


కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఉద్యోగాలను అడ్డుకునేందుకు 350 పిటిషన్లు వేసినా అభ్యర్థులు పట్టుదలతో విజయం సాధించారు. ఏడాది తర్వాత వైసీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ




మంగళవారం 11.08.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక


సంపుటి - 34 సంచిక - 111 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

# భూమి.. హక్కు.. పక్కా భద్రత

- వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలు
- బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్‌తో భద్రత
- 9,365 గ్రామాల్లో రీసర్వే: చంద్రబాబు





**కైకలూరు, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూమి రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రికార్డుల రిఫార్మ్స్ 2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తామని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి- మీ హక్కు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఇ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గా భవానీ అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని సీఎం జారీ చేశారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్టుగా సీఎం రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం ప్రజలు, రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ వేగంతో అభివృద్ధి చేస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఇచ్చిన భూమిని 22ఏలో పెడితే దానిని పరిష్కరించి వారికి పట్టాలు ఇచ్చాం. మీ భూమి మీ హక్కు దానిపై ఇతరులు పెత్తనం చేయడానికి వీల్లేదు. పాస్ పుస్తకాలపై గత పాలకులు ఫోటోలు ఎలా వేసుకుంటారు. 2019-24 మధ్య గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా రెవెన్యూ రికార్డులు ధ్వంసం అయ్యాయి. వారికి ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని డిజిటల్ గా 22ఏలో పెట్టేసి వివాదాస్పదం చేశారు. 2024లో అధికారంలోకి రాగానే ఎక్కడికి వెళ్లినా భారీ ఎత్తున భూ ఫిర్యాదులు అందాయి. అప్పుడే వీటన్నిటినీ పరిష్కరించాలని నిశ్చయించుకున్నాం. ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తున్నాం. సమస్యలు పట్టించుకోని వారికి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. గత పాలకులు బటన్ నొక్కటం, పరదాల చాటున రావటం, సభలు పెట్టి చెట్లు నరికేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనే ప్రతీ నెలా సమావేశాల ద్వారా వారిని కలుస్తున్నాం. కరెన్సీకి ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టా దారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం.
క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. వచ్చే ఏడు నెలల్లో 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనాలు :** "ఇప్పటి వరకూ 41 వేల ఎకరాల మేర భూ సమస్యలు క్లియర్ చేశాం. దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్రమలు, ప్రజలకు ప్రయోజన కలిగింది. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశాం. ప్రతీ రైతుకు, భూ యజమానికి రాజ ముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలు జారీ చేసే వరకూ విశ్రమించం. భూమి తమదైనా వేర్వేరు ఇబ్బందులతో రైతులు, భూ యజమానులు ఇప్పటి వరకూ సమస్యలు ఎదుర్కొన్నారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ లాంటి పాత భూమి రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాం. లింక్ డాక్యుమెంట్లన్నీ ఆన్ లైన్ ద్వారా అందిస్తాం. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి ధృవీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నాం. 9 లక్షల మందికి ఇప్పటి వరకూ ఆటో మ్యూటేషన్ సౌకర్యం కల్పించాం. రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే చేసి ఈకేవైసీ తీసుకున్న తర్వాతే రాజముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తున్నాం. గ్రామ సభ నిర్వహించి పూర్తి పారదర్శకంగా పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలన్నదే మా ఉద్దేశం. వివాదాలు తగ్గి లావాదేవీలు పెరుగుతాయి. ఐటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అనుసంధానించి ప్రజలకు సులభంగా పౌర

2లో



# '102'కు అధునాతన రూపు

- తల్లీబిడ్డల భద్రతే లక్ష్యంగా అత్యాధునిక వాహనాలు
- తొలిదశలో 300 సిద్ధం.. మరో 200 త్వరలో..
- నేడు నరసరావుపేటలో ప్రారంభం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** దేశంలోనే తొలిసారిగా తల్లీ బిడ్డల భద్రత, ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక వాహనాలను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రూపురేఖలు, బ్రాండింగ్‌ను ఖరారు చేశారు. తల్లులు, నవజాత శిశువులు సులభంగా ఎక్కడం, దిగడం, ప్రయాణంలో భద్రత, అవసరమైన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వాహనాలు రూపొందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే సమయంలో తల్లి, శిశువులకు ఎదురయ్యే రవాణా సమస్యను తొలగించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, అధిక ప్రమాద (హైరిస్క్) గర్భిణులకు అవసరమైన సమయంలో రవాణా అందించడం ద్వారా మాతా, శిశు మరణాలను తగ్గించడమే ఈ సేవల ప్రధాన లక్ష్యం. కొత్త వాహనాల ప్రారంభ కార్యక్రమం ఆగస్టు 11న నరసరావుపేటలో జరగనుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన వాహన సేవలను ప్రారంభించనున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ కార్యక్రమా నికి అనుగుణంగా జిల్లాల్లోనూ కొత్త వాహనాల

మిగతా 2లో...




# మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంపు



- రూ. 50,000 నుంచి రూ. 75,000 కు పెంచిన ప్రభుత్వం
- న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రం లోని ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం ను రూ.50,000 నుంచి రూ.75,000 కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని

మిగతా 2లో...

# మయన్మార్ బాధితులకు లోకేశ్ భరోసా



- స్వస్థలాలకు సురక్షితంగా రప్పిస్తాం
- ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్ లో చిక్కుకున్న నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

మిగతా 2లో...

# దైవ నామాలతో పరిహాసమా?

- రాజకీయ ప్రయోజనాల కోసం భక్తి గీతాలను పేరడీలుగా మార్చడం తగదు
- భక్తుల మనోభావాలను గౌరవించాలి: పవన్ కల్యాణ్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భక్తితో కొలుస్తూ ఆలపించే పవిత్ర దైవ నామాలు, భక్తి గీతాలను రాజకీయ అవసరాల కోసం పేరడీలుగా పాడుతూ అపహాస్యం చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు నగరంలో ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ పార్టీ రాజకీయ కార్యక్రమంలో పవిత్ర గోవింద నామాలను పేరడీగా ఉపయోగించి భక్తుల మనోభావాలను కించపరిచేలా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారి తీరు ధార్మిక విశ్వాసాలకు విఘాతం కలిగించేలా ఉందన్నారు.

మిగతా 2లో...

## లోపలి పేజీల్లో...


### పోలవరానికి నిధుల భరోసా.. గడువు పొడిగింపు

- ఫేజ్-1 పూర్తికి మరో ఏడాది గడువు
- 2021-26 మధ్య రూ.12,620.53 కోట్ల విడుదల
- సవరించిన అంచనా రూ.30,436.95 కోట్లు

### పీ4కు ఐటీసీ చేయూత.. 100 గ్రామాలకు అభివృద్ధి

- 9 జిల్లాల్లో సమగ్ర గ్రామీణాభివృద్ధి
- 15 లైట్‌హౌస్ గ్రామాల్లో 'మిషన్ సునేత్రా కల'

### పన్నుల వసూళ్లలో ఏఐ.. పారదర్శకత, సమర్థత

- ఆదాయ పరిపాలనలో ఏపీ విధానాలకు జీఎస్టీ కౌన్సిల్ ప్రశంసలు
- ఇతర రాష్ట్రాలకు నమూనాగా నిలుస్తాయన్న కేంద్ర బృందం

### ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

- నిర్ణయించిన ధరలకు రేపటి నుంచే కొనుగోళ్లు జరగాలి
- నిబంధనలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు
- ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణం
- ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం
- పొగాకు రైతుల కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




# గ్లోబల్ పర్యాటక పటంలో ఏపీ

- గోదావరి పుష్కరాలు-2027ను ప్రపంచస్థాయి ఉత్సవంగా నిర్వహిస్తాం
- టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ట్రేడ్‌తో భాగస్వామ్యానికి పిలుపు: మంత్రి దుర్గేష్

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్):** దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్(ఐఏటీవో), మిగతా 3లో...

# ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ

- రూ.20 లక్షల ఆర్థిక సాయం : మంత్రి టీజీ భరత్




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాజమండ్రిలో ఇద్దరు వ్యక్తులు నిర్లక్ష్యంగా కారు నడిపి ఢీ కొన్న ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి టీజీ భరత్ పరామర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లిన మంత్రి, ప్రియాంక మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మిగతా 3లో...

## చేతిలో జాతీయ జెండా...

# మనసులో 'అను నేను' అజెండా

- దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు పాత్ర పోషించాలి
- రైతు, విద్యార్థి, వ్యాపారి.. ఎవరి రంగంలో వారు అత్యుత్తమంగా పనిచేయాలి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర నిర్మాణమే నా సంకల్పం: చంద్రబాబు



**కలిదిండి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** జాతీయ జెండాతో పాటు ప్రతి ఒక్కరి మనసులో దేశాభివృద్ధి కోసం అను నేను అనే అజెండాతో ఒక సంకల్పం తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒక చేతిలో జాతీయ జెండా.. మరో చేతిలో 'నేను.. దేశం కోసం ఇది చేస్తాను' అనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ మేరకు సంకల్పం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధికి.. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించేలా తాను పని చేస్తానని సంకల్పం తీసుకున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... దేశ సేవ అంటే సరిహద్దులకు వెళ్లి యుద్ధం చేయడం ఒక్కటే కాదని.. ఎవరి వృత్తిలో వారు అత్యుత్తమంగా పనిచేయడం కూడా దేశ సేవేనని స్పష్టం చేశారు. రైతు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే అది దేశ సేవేనని.. ఆక్వా రైతు నాణ్యమైన ఉత్పత్తిని సాధించి ఎగుమతులు పెంచితే అదీ దేశ సేవేనని సీఎం చంద్రబాబు అన్నారు. అలాగే ఓ విద్యార్థి బాగా చదివి ఉన్నతంగా ఎదగడం..

మిగతా 2లో...

## మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంపు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 34 ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ల కోర్టులు పని చేస్తున్నాయని తెలిపారు. 2017 సంవత్సరం తర్వాత ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం పెంచలేదన్నారు. ఈ నేపథ్యంలో వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు చేసిన విన్నపాన్ని హైకోర్ట్ పరిశీలించి 34 కోర్టుల్లో పనిచేస్తున్న మేజిస్ట్రేట్ ల నెలసరి గౌరవ వేతనాన్ని పెంచేందుకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలించిన సియం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ల నెలసరి గౌరవ వేతనాన్ని రూ. 50,000 ల నుండి 75,000 లకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి తోడు ప్రస్తుతం ఉన్న రవాణా భత్యం (కన్వేయన్స్ అలవెన్సు) రూ. 10,000ను కొనసాగించుటకు కూడా ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆ మేరకు గౌరవ వేతనం పెంపు, రవాణా భత్యం తో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. కాగా ఇటీవల సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ల గౌరవ వేతనం నెలకు రూ. 30,000 నుండి రూ. 45,000 కు పెంచిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. గౌరవ వేతనం పెంపు పట్ల ఫస్ట్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు హర్షం వ్యక్తం చేశారు.

## మయన్మార్ బాధితులకు లోకేశ్ భరోసా

(మొదటి పేజీ తరువాయి)


మయన్మార్ లో చిక్కుకున్న బాధితులను స్వస్థలాలకు రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని కోరారు. వాళ్ళని సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇక ఇలాంటి వాటికి ఎవరూ మోసపోకూడదు, యువత సైబర్ నేరాలపై చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## పోలవరానికి నిధుల భరోసా.. గడువు పొడిగింపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** పోలవరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ మేరకు కేంద్రం ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తోంది. స్పిల్ వే పనులతో పాటు డ్యామ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు నిధులు, పురోగతిపై కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. 2021-26 మధ్య మొత్తం రూ. 12,620.53 కోట్లు విడుదల చేసినట్లు స్పష్టం చేసింది. పోలవరం ఫేజ్-1కు సవరించిన అంచనా ప్రకారం రూ. 30,436.95 కోట్ల అంచనాకు కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. పోలవరం ఫేజ్-1 పూర్తికి మరో ఏడాది గడువు పెంచినట్లు వెల్లడించింది. 17,892 నిర్వాసిత కుటుంబాలను తరలింపు సైతం పూర్తి అయినట్లు స్పష్టం చేసింది. ఆర్అండ్ఆర్ పనులకు రూ. 1373.01 కోట్లు చెల్లించినట్లు కేంద్రప్రభుత్వం తెలిపింది.

## పీ4కు ఐటీసీ చేయూత.. 100 గ్రామాలకు అభివృద్ధి




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** జీరో పావర్టీ పీ4 కార్యక్రమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, ఐటీసీ లిమిటెడ్ భాగస్వామ్యం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని 9 జిల్లాల్లో 100 గ్రామాల అభివృద్ధికి ఐటీసీ సహకారం అందించనుండగా, అందులో 15 గ్రామాలను పీ4 లైట్‌హౌస్ గ్రామాలుగా అభివృద్ధి చేసి సమగ్ర గ్రామీణాభివృద్ధికి ఆదర్శ నమూనాలుగా తీర్చిదిద్దనున్నారు. బంగారు కుటుంబాలకు జీవనోపాధి, ఆదాయం, ఆర్థిక స్థిరత్వం మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, నీటి భద్రత, విద్య, వ్యర్థాల నిర్వహణ తదితర రంగాల్లో కార్యక్రమాలు చేపట్టనున్నారు. 15 పీ4 లైట్‌హౌస్ గ్రామాల్లో ఐటీసీ 'మిషన్ సునేహ్రా కల్' కార్యక్రమం ద్వారా 10 సూత్రాల్లో 6 సూత్రాలను అమలు చేయనున్నారు. కార్యక్రమాల అమలుకు ఐటీసీ సాంకేతిక సహాయం, శిక్షణ, క్షేత్రస్థాయి నైపుణ్యాన్ని అందించనుంది. స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు మాట్లాడుతూ 100 గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి ఈ భాగస్వామ్యం కొత్త అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఫౌండేషన్ సీఈఓ అనంత్ శంకర్ మాట్లాడుతూ 15 లైట్‌హౌస్ గ్రామాలను ఆదర్శ నమూనాలుగా తీర్చిదిద్దడం ద్వారా పీ4 కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతిపాదిత అవగాహన ఒప్పందం మూడేళ్ల కాలపరిమితితో ఆర్థికేతర ఒప్పందంగా అమలు కానుంది. కార్యక్రమం అమలు, పర్యవేక్షణ కోసం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, ఐటీసీ ప్రతినిధులతో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ వి. సాంబశివరాజు, ఐటీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాహుల్ గౌరహా, సౌత్ రీజినల్ మేనేజర్ బినోయ్, దినేష్ హుండేకర్, దేబస్మిత్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## దైవ నామాలతో పరిహాసమా?

(మొదటి పేజీ తరువాయి)

మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రపూరిత ఆలోచనలతో ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పార్టీ నాయకులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. దైవ నామాలు, మంత్రాలు, స్తోత్రాలు, కీర్తనలు ప్రజల ధార్మిక విశ్వాసంలో అంతర్భాగమని ఆయన పేర్కొన్నారు. వాటిని అపహాస్యం చేయడం లేదా రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం వంటి విధానాలను అందరూ విడిచిపెట్టాలని పవన్ కల్యాణ్ సూచించారు. భక్తుల మనోభావాలు, ధార్మిక విశ్వాసాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# భూమి.. హక్కు.. పక్కా భద్రత

(మొదటి పేజీ తరువాయి)



సేవలు అందేలా చర్యలు చేపట్టాం. కొల్లేరు వద్ద తాగునీటి సమస్యను పరిష్కరించేలా రూ. 36 కోట్లను కైకలూరుకు మంజూరు చేశాం. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పదేపదే మరమ్మత్తులు వచ్చే రహదారులకు కూడా శాశ్వత పరిష్కారం ఉండేలా సిమెంట్ రోడ్లు వేయాలని ఆలోచన చేస్తున్నాం. గత పాలనలో గోతులు పడిన రోడ్ల గురించి ప్రశి?న్నస్తే బటన్ నొక్కామని సమాధానం ఇచ్చేవారు. గత పాలన తాలూకు విధ్వంసపు గడ్డు రోజులను అధిగమించి క్రమంగా అభివృద్ధివైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. 2019-24 మధ్య రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసమైంది, ఇప్పుడు పశ్చిమాసియాలో యుద్ధం లాంటి పరిస్థితులు ఆక్వా రంగాన్ని దెబ్బతీశాయి. కానీ కూటమి వచ్చాక ఆక్వాకు రూ. 1.50 కు యూనిట్ చొప్పున రాయితీ విద్యుత్ ను జోన్ తో నిమిత్తం లేకుండా ఇస్తున్నాం. ప్రభుత్వానికి రూ. 1150 కోట్ల అదనపు భారం పడినా.. దేశానికి ఆదాయం వచ్చేలా చేస్తున్న రైతుల కోసం దీనిని భరిస్తున్నాం. నాన్ ఆక్వా జోన్ పరిధిలోని 12,500 మంది రైతులకు కూడా కొత్తగా ఈ రాయితీ విద్యుత్ అమలు అవుతుంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**పరామర్శల పేరుతో గొడ్డలిపార్టీ నానాయాగీ :** " ఓ దౌర్భాగ్యపు పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. గొడ్డలి పార్టీ వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారు. నక్సల్స్ నాపై క్లైమోర్ మైన్స్ పేల్చినా కేవలం ప్రజల కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నాను. రాయలసీమలో ఫ్యాక్షన్, హైదరాబాద్‌లో మత విద్వేషాలను కూడా సమర్ధంగా నియంత్రించాం. ఆ తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగి సంపద పెరిగింది. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు వచ్చాయి. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ వల్ల గంజాయి, రౌడీ బ్యాచ్ కారణంగా అరాచకాలు జరిగాయి. మేం అధికారంలోకి వస్తునే గంజాయి పంటను నిర్మూలించాం. దేవరపల్లి వద్ద పొగాకు రైతుల పరామర్శకు వెళ్లి నానా యాగీ చేశారు. స్వైర విహారం చేశారు. రోడ్లపై ప్రమాదకరంగా మోటారు సైకిళ్లతో సర్కస్ చేస్తూ భయపెడుతున్నారు. రైతుల పొగాకు మొత్తం తొక్కించారు. పొగాకు కేజీకి రూ. 10 చొప్పున సబ్సీడీ ఇవ్వటంతో పాటు బ్యారెన్ కు రూ. 50 వేల రుణం ఇప్పించేలా కేంద్రంతో మాట్లాడాం. తప్పు చేస్తే మా పార్టీ వ్యక్తులైనా చర్యలు తీసుకుంటున్నాం. గుంటూరులో ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించారని టీడీపీ నేతను సస్పెండ్ చేశాం. కేసు పెట్టి విచారణ చేస్తున్నాం. శ్రీకాకుళంలో ఓ మాజీ మంత్రి కొడుకు బైక్ తో గుద్ది ఓ వ్యక్తిని చంపేస్తే అతన్ని పరామర్శించడానికి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వెళ్లి అరాచకం చేశారు. ప్రధాన మంత్రి పర్యటన ఓ వైపు ఉంటే రోడ్లపై గంటలు గంటలు ర్యాలీ చేశారు. ఓ మహిళా పోలీసు అధికారిపై దాడి చేశారు. తిరిగి పోలీసులపై నెపం వేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తే దానిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. పూర్తి మెరిట్ తో ఉద్యోగాలు సంపాదించిన యువతను కించ పరిచేలా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోంది. ఢిల్లీలో నీట్ పరీక్ష పేపరు లీక్ అయితే.. ఇక్కడ కూడా లోకేష్ రాజీనామా చేయాలని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. మెగా డీఎస్సీ లో ఉద్యోగాలు పొందిన టీచర్లు రోడ్లపైకి వచ్చి ర్యాలీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. పాఠాలతో పాటు గుణపాఠాలు కూడా చెబుతామని వాళ్లు హెచ్చరించారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా టీచర్లు ఆందోళన చేశారు. ఇంత చేసినా ఆ పార్టీకి బుద్ధిరావటం లేదు. ఇంకా ఆందోళన చేస్తాం, రోడ్లపై స్వైరవిహారం చేస్తామంటున్నారు. రప్పా రప్పా అంటూ గొడ్డలి పార్టీ రౌడీలు, గంజాయి బ్యాచ్ లు ప్రజలకు నిద్ర లేకుండా చేస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కడితే అది నేనే కట్టాను అంటున్నాడు. పోలవరం పూర్తి అయితే అది కూడా నేనే చేశానంటాడు. అమరావతి నిర్మిస్తే అది కూడా నేనే అంటాడు. అభివృద్ధి పనులు పూర్తి చేసి మేం ఆనందిస్తుంటే.. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు విధ్వంసం చేసేసి ఆరోపణలు చేస్తున్నాడు. ఎవరు ప్రజలకు ఇబ్బంది కలిగించినా వదిలి పెట్టేది లేదు." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొలుసు పార్ధసారథి, అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సీఎస్ సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# '102'కు అధునాతన రూపు

(మొదటి పేజీ తరువాయి)

సేవలు ప్రారం భం కానున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలకు గర్భిణులకు మాత్రమే సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటన ప్రకటన జారీ చేశారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవిశీ చిన వారికి మాత్రమే ఉచిత వాహన సదుపాయం** : రాష్ట్రవ్యాప్తంగా '102 ' (తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు) సేవల్ని ఆధునిక విధానం మరింత విస్తరించేందుకు ప్రభుత్వం మొత్తం 500 వాహనాలను సమకూర్చుతోంది. తొలిదశలో 300 వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మిగిలిన 200 వాహనాలను త్వరలో అందుబాటులోనికి రానున్నాయి. సదరు జిల్లాల్లో ప్రసవాల ఆధారంగా ఈ వాహనాలు కేటాయించారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, నవజాత శిశువును ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చే డ్రాప్‌బ్యాక్ సేవ పూర్తిగా ఉచితం. తల్లితోపాటు ఇద్దరు సహాయకులు కూడా ప్రయాణించవచ్చు. అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైన గర్భిణులకు ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందిస్తారు. 2025--26లో '102 ' సేవల ద్వారా 2,05,914 ప్రయాణాలు నిర్వహించారు. ఇందులో 1,65,093 ప్రసవానంతర డ్రాప్‌బ్యాక్ ప్రయాణాలు, 40,821 హైరిస్క్ గర్భిణుల రవాణా సేవలు ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలను విద్యవేద ఫౌండేషన్ అండ్ మెసర్స్ శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ కు తాజాగా ప్రభుత్వం అప్పగించిశీది. ఈ సంస్థనే సొంత వాహనాలను నడుపుతోశీది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో '102' 'సేవల కోసం ప్రభుత్వం రూ. 37.40 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్‌ను కేటాయించింది.

**భద్రతకు అధునాతన ఫీచర్లు:** కొత్త వాహనాలు ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ఎంయూవీ తరహాలో ఉంటాయి. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ప్రత్యేక ఫుట్‌రెస్టులు, లోపల పట్టుకునేందుకు హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటుచేశారు. దురదృష్టవశాత్తు జరిగే రోడ్డు ప్రమాదాల్లో రక్షణగా ఉండేశీదుకు వాహనాల పక్కల కలిపి ఆరు ఎయిర్ బ్యాగులు ఉన్నాయి. వెనుక సీట్లకు సీట్‌బెల్టులు , రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, 80 కి.మీ. వేగం దాటితే హెచ్చరించే స్పీడ్ అలర్ట్, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయి. వాహనాల్లో ఉష్ణోగ్రత నియంత్రణతో కూడిన ఏసీ ఉంటుంది. నవజాత శిశువుకు అనుకూలమైన ఉష్ణోగ్రత ఉండేలా దీనిని రూపొందించారు.

**అత్యవసరమైతే.. ఎస్ఓఎస్ :** గర్భిణి కూర్చున్న సీటు వద్దే ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ బటన్ ఏర్పాటు చేశారు. నొక్కగానే 102 కాల్‌సెంటర్‌కు సమాచారం చేరుతుంది. వాహనం ఉన్న ప్రదేశాన్ని లైవ్ జీపీఎస్ ద్వారా కంట్రోల్ సెంటర్‌కు పంపే వీలుంది. అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసి వైద్య సహాయం అందిస్తారు. వాహనాల్లో ఏఐఎస్--140 ప్రమాణాలకు అనుగుణమైన జీపీఎస్/వీఎల్‌టీడీ ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది. జీపీఎస్‌తో పాటు భారత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ నావిక్ ద్వారా ద్వంద్వ ఉపగ్రహ కవరేజీ లభిస్తుంది. డ్యూయల్ సిమ్ 4జీ, నెట్‌వర్క్ లేని సమయంలో సమాచారాన్ని నిల్వ చేసే ఆఫ్‌లైన్ డేటా సదుపాయం, బ్యాకప్ బ్యాటరీ ఏర్పాటు చేశారు.

**ప్రయాణంలోనే ఆరోగ్య సూచనలు:** ప్రయాణంలో ఫోన్ ఛార్జ్ చేసుకునేందుకు మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, హ్యాండ్ శానిటైజర్, టిష్యూ పేపర్, స్టెయిన్‌లెస్ స్టీల్ డస్ట్‌బిన్, ఫస్ట్‌ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచారు. ప్రత్యేక ఇంటిగ్రేటెడ్ ఆడియో వ్యవస్థ ద్వారా ప్రసవానంతర సంరక్షణ, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు, శిశువుల పోషణ, టీకాలు, ప్రమాద సంకేతాలు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రభుత్వ సూచనలు వినిపిస్తాయి.

డ్రైవర్ యాప్ మ్యాపింగ్, కాల్‌సెంటర్ అనుసంధానం, ఆర్‌సీహెచ్ ధ్రువీకరణలను ఐటీ వ్యవస్థలోకి తీసుకొచ్చారు. జీపీఎస్ ద్వారా వాహనం ఎక్కడ ఉందో తెలుసుకుని, అందుబాటులో ఉన్న వాహనాన్ని అవసరమైన చోటుకు కేటాయించడం, ప్రయాణాన్ని పర్యవేక్షించడం సులభమవుతుంది. రాష్ట్రంలోని ఏ ఫోన్ నుంచైనా టోల్‌ఫ్రీ 102ను సంప్రదించవచ్చు.


## చేతిలో జాతీయ జెండా... మనసులో 'అను నేను' అజెండా

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారి నాణ్యమైన ఉత్పత్తులు అందించి ఉపాధి కల్పించడం.. ఇలా ప్రతి ఒక్కరూ తమకు తాము ఒక సంకల్పం తీసుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గిరిజన గ్రామంలో పుట్టిన ద్రౌపదీ ముర్ము దేశ అత్యున్నత పదవిని 'అను నేను' అంటూ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేశారని సీఎం గుర్తుచేశారు. సాధించాలనే సంకల్పం ఉంటే ఎవరైనా అత్యున్నత స్థాయికి ఎదగవచ్చని చెప్పారు. 'చంద్రబాబు నాయుడు అనే నేను.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి సంకల్పం చేశాను' అని పేర్కొన్న ఆయన.. రాష్ట్ర ప్రజలు కూడా తమ వంతుగా ఏయే అంశాలపై సంకల్పం తీసుకోవాలో ఆలోచించాలని కోరారు.

ప్రతి ఒక్కరి సంకల్పానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం హామీ ఇచ్చారు. వ్యక్తిగత అభివృద్ధి, కుటుంబ సంక్షేమంతో పాటు రాష్ట్రం, దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రజలు తమ సంకల్పాలను నిర్దేశించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమంగా కాకుండా.. ప్రతి ఒక్కరూ దేశం కోసం తాను చేయాల్సిన పనిని నిర్ణయించుకునే రోజుగా మారాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## పన్నుల వసూళ్లలో ఏఐ.. పారదర్శకత, సమర్థత



**అమరావతి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్):** పన్నుల పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విధానాలను పరిశీలించేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ అదనపు కార్యదర్శి పంకజ్ కుమార్ సింగ్, సంయుక్త కార్యదర్శి డి.పి. మిశ్రా సోమవారం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖను సందర్శించారు. కుంచనపల్లిలోని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో చీఫ్ కమిషనర్ (స్టేట్ ట్యాక్స్) బాబు ఎ., ఐఏఎస్ ఆధ్వర్యంలో అధికారులు రాష్ట్రంలో అమలు చేస్తున్న ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన విధానాలను కేంద్ర బృందానికి వివరించారు. రెవెన్యూ, ఈ-వే బిల్, రిజిస్ట్రేషన్లు, రిటర్నులు, ప్రొఫెషన్ ట్యాక్స్, బకాయిలు, ఆడిట్, తనిఖీలు, స్క్రూటినీ తదితర అంశాలకు సంబంధించిన ఏఐ డ్యాష్‌బోర్డులను ప్రదర్శించారు. ఈ-వే బిల్ డేటా ఆధారంగా ఎస్‌జీఎస్టీ నగదు చెల్లింపులు, ఐజీఎస్టీ సెటిల్‌మెంట్‌ను అంచనా వేసే విధానాన్ని వివరించారు. జీఎస్టీ డేటాను ప్రధాన సూచికగా వినియోగించి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) అంచనా, నౌకాస్టింగ్ విధానాన్ని కూడా అధికారులు వివరించారు. ఏఐ ఏజెంట్ ద్వారా నివేదికలు, డ్యాష్‌బోర్డుల రూపకల్పనతో పాటు ఆడిట్‌లో ఉపయోగించే రంగాల వారీ అధ్యయనాల నాలెడ్జ్ హబ్‌ను కేంద్ర బృందానికి చూపించారు. రిటర్నుల స్క్రూటినీ, ఆడిట్, తనిఖీల్లో కేసుల ఎంపిక నుంచి నోటీసుల జారీ, పన్ను చెల్లింపుదారుల సమాధానాల పరిశీలన, వ్యత్యాసాల గుర్తింపు, కేసుల పరిష్కారం వరకు ఏఐ ఆధారిత పూర్తి ప్రక్రియను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మైక్రోసాఫ్ట్, గూగుల్ ఏఐ ఇంజిన్ల సహకారంతో ఈ విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన న్యాయ కేసులను ఏపీ ఆన్‌లైన్ లీగల్ కేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ నుంచి గుర్తించి, ప్రభుత్వ న్యాయవాదులకు సూచనలు రూపొందించడం, అప్పీలేట్ అధికారులు, జీఎస్టీ అప్పీలేట్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో పెండింగ్ కేసులను పర్యవేక్షించే లీగల్ ఏఐ మాడ్యూల్‌ను కూడా వివరించారు. జీఎస్టీ డేటాను ఏఐ వ్యవస్థలతో అనుసంధానించి ఆదాయ వసూళ్లపై రియల్‌టైమ్ నివేదికలు రూపొందించేందుకు అవసరమైన ఏపీఐని అందించాలని చీఫ్ కమిషనర్ కేంద్ర అధికారులను కోరారు.

# ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

**గుంటూరు, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ప్రస్తుత సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు.



ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. పొగాకు బోర్డు 140 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, గత సీజన్ చివరిలో మంచి ధరలు రావడంతో రైతులు ఆశతో సాగును పెంచారని, ఫలితంగా సుమారు 240 మిలియన్ కేజీల వరకు పొగాకు ఉత్పత్తి జరిగిందన్నారు. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, సిగరెట్లకు సంబంధించిన పరిణామాలు తదితర కారణాలతో ధరలు తగ్గాయని పేర్కొన్నారు. పొగాకు బోర్డు ఏర్పడిన తర్వాత రైతుల సమస్యలపై ఈ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి మరొకరు లేరని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆరుసార్లు గంటల తరబడి సమావేశాలు నిర్వహించి, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఈ సంక్షోభం నుంచి బయటపడేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర వాణిజ్య శాఖతో పాటు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోను పలుమార్లు చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు.

రైతులకు అదనపు ఆర్థిక సహాయం అందించే అంశంపై తొలుత కేంద్రంతో చర్చలు జరిపామని, అయితే ఇతర పొగాకు పండించే రాష్ట్రాల నుంచి కూడా ఇలాంటి డిమాండ్లు వచ్చే అవకాశం ఉందన్న కారణంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదన్నారు. దీంతో అధికారులు, రైతులు, పొగాకు బోర్డు ప్రతినిధులతో మరోసారి చర్చించి ఈ ఏడాది రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని వివరించారు. పొగాకును నాలుగు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. బ్రైట్ గ్రేడ్‌కు కిలో రూ. 230కు తగ్గకుండా, మీడియం గ్రేడ్‌కు రూ. 190కు తగ్గకుండా, ఆఫ్‌స్టైల్‌కు రూ. 130కు తగ్గకుండా, లో గ్రేడ్‌కు రూ. 110కు తగ్గకుండా కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి ఈ ధరలపై నిర్ణయం తీసుకున్నారని, అనంతరం కేంద్ర సహాయ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పొగాకు బోర్డు అధికారులు, ట్రేడర్లతో మాట్లాడి నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారని తెలిపారు.

అయితే కొన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో నిర్ణయించిన ధరలను పాటించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. అందుకే ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించి కంపెనీలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని చెప్పారు. "రేపటి నుంచి నాలుగు గ్రేడ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే ప్లాట్‌ఫారమ్‌లపై కొనుగోళ్లు జరగాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తప్పవు" అని మంత్రి హెచ్చరించారు. కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యాలతో మాట్లాడి రేపటి నుంచి నిర్ణయించిన ధరలకు కట్టుబడి కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పొగాకు బోర్డు రైతులు చెల్లించిన నిధులతోనే నడుస్తున్న నేపథ్యంలో రైతులకు తిరిగి అండగా నిలవాల్సిన బాధ్యత బోర్డుపై ఉందని కేంద్రానికి స్పష్టం చేశామని మంత్రి తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించి ప్రతి రైతుకు రూ. 50 వేల చొప్పున రెండు సంవత్సరాలపాటు వడ్డీలేని రుణం అందించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ. 50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

దీనితోపాటు ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. 94 మిలియన్ కేజీల ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకుకు క్వింటాల్‌కు రూ. 1,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని నిర్ణయించిందని, అంటే కిలోకు రూ. 10 మేర అదనపు సాయం అందుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే పొగాకు రైతులకు నిజమైన మేలు జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు విక్రయం జరిగిన అనంతరం రైతుల వివరాలను గుర్తించి, సంబంధిత రైతుకు రావాల్సిన మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ విధానంలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వచ్చే సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ 80 మిలియన్ కేజీలకు మించి ఒక్క కేజీ పొగాకు కూడా అదనంగా సాగు కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తనాల సరఫరా దశ నుంచే నియంత్రణ తీసుకొచ్చి, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగును పరిమితం చేయడం ద్వారా రైతులకు స్థిరమైన ధర లభించేలా ముందుకెళ్తామని చెప్పారు.

పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపడుతున్నా కొందరు ప్రతి అంశాన్ని రాజకీయంగా మార్చి విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడితే అర్థం చేసుకోవచ్చని, కానీ నిన్నటి వరకు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ కు వాస్తవాలు తెలిసి కూడా రైతుల విషయంలో రాజకీయ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2019లో వైసీపీ హయాంలో రాష్ట్రంలో సుమారు 121 మిలియన్ కేజీల ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తి కాగా ధరలు తీవ్రంగా పడిపోయి రైతులు ఆందోళనకు దిగిన పరిస్థితులను అప్పటి ప్రభుత్వం ఎదుర్కొందని మంత్రి గుర్తుచేశారు. కేవలం మార్క్ ఫెడ్ ద్వారా 10.5 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం చూపిన తీరు ఏమిటో, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులను ఆదుకునేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో రైతులే గమనిస్తున్నారని అన్నారు. "రైతుకు నష్టం వస్తే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం మాది కాదు. మార్కెట్‌లో ఎన్ని ప్రతికూల పరిస్థితులు వచ్చినా రైతుకు సాధ్యమైనంత మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఈ ఏడాది సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, పొగాకు బోర్డు సమన్వయంతో అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## నేడే తెనాలిలో డీఎస్సీ ఉద్యోగుల ర్యాలీ



తెనాలి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్): తెనాలి, వేమూరు నియోజకవర్గాల పరిధిలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు చిన్నరావూరు పార్కు నుంచి ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని గాంధీచౌక్ మీదుగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ కుద్దూస్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా నియమితులైన అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొననున్నారని ఆయన తెలిపారు. మాజీ మంత్రి, తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, శాసన మండలి సభ్యుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను అభినందించడంతో పాటు వారి విజయాన్ని చాటిచెప్పేలా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ర్యాలీలో నియోజకవర్గంలోని పార్టీ వార్డు, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మొహమ్మద్ కుద్దూస్ కోరారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు, పార్టీ శ్రేణులు ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## విషం కక్కుతున్నారు.. తరిమికొట్టండి




అమరావతి(జర్నలిస్ట్ ఫైల్): వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని, ఆ పార్టీ జెండాను తరిమికొట్టండని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కలిదిండిలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ డీఎస్సీపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ రాజీనామా డిమాండ్ అర్థరహితమని కొట్టిపారేశారు. మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకా మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి అని ప్రశ్నించారు. స్కూళ్లలో వసతులు కల్పించినదుకా.. సర్వేపల్లి కిట్లు పంపిణీ చేసినందుకా మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని నిలదీశారు. విలువలతో కూడిన సిలబస్ ఇచ్చినందుకా రాజీనామా చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

## వారం రోజుల్లో అర్హులైన నేతన్నలకు 'నేతన్న సేవలో' సాయం



అమరావతి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్): అర్హులైన నేతన్నలందరికీ 'నేతన్న సేవలో' పథకం కింద వారం రోజుల్లో రూ. 25 వేల ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఇప్పటివరకు 71,536 మంది నేతన్నలకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామని, తాజాగా మరో 13,678 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించి అర్హులను గుర్తించి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు నెలకు రూ. 4 వేల చొప్పున ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 62,541 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం కింద 200, 500 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. చేనేత, జౌళి శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షలో అర్హులైన ప్రతి నేతన్నకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదు రాకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.

## కృష్ణా బేసిన్‌లో వరద తగ్గుముఖం

**కర్ణాటక:** గత పది రోజులు నుంచి కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున పోటెత్తిన వరద తగ్గుముఖం పట్టింది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 118. 22 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఆల్మట్టి గరిష్ఠ నీటి నిలువ సామర్థ్యం 123.08 టీఎంసీలు కాగా ఆల్మట్టి నుంచి నారాయణపూర్?కు 42 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. నారాయణపూర్ ప్రస్తుత నీటి నిల్వ 33.12 టీఎంసీలుగా ఉంది. నారాయణపూర్ నుంచి జూరాలకు 57 వేల క్యూసెక్కులు వరద ప్రవాహం కొనసాగుతోంది.

జూరాల ప్రస్తుత నీటి నిల్వ 8.53 టీఎంసీ : జూరాల గరిష్ట నీటి నిల్వ 9.65 టీఎంసీలు కాగా ప్రస్తుతం నీటి నిల్వ 8.53 టీఎంసీలుగా ఉంది. జూరాల నుంచి శ్రీశైలానికి 44 వేల 279 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. శ్రీశైలం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 878 అడుగులుగా ఉంది. శ్రీశైలం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 181 టీఎంసీలుగా ఉంది. పోతిరెడ్డిపాడు, మల్యాల, హంద్రీనీవా కాల్వలకు 12 వేల 900 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

**శ్రీశైలంలో ట్రయల్ రన్ :** ఈరోజు శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం నాలుగో యూనిట్‌లో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ట్రయల్ రన్ విజయవంతమైతే అధికారులు గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఆరేళ్ల తర్వాత ఎడమగట్టు నాలుగో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. 2020 ఆగస్టులో బ్యాటరీలు మారుస్తుంటే షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగింది. ప్రభుత్వం నాలుగో యూనిట్‌లో మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తోంది.

కృష్ణా నదిపై ఉన్న ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, అలాగే ఆయా రాష్ట్రాల నీటి అవసరాలపై చర్చించేందుకు ఈనెల 13న కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం కానుంది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనున్న ఈ భేటీలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి, తెలంగాణ, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాల నీటి అవసరాలపై చర్చ జరగనుంది. కృష్ణా జలాల అంశంపై చర్చించేందుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని ఏపీ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇటీవల కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు.

# గ్లోబల్ పర్యాటక పటంలో ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్ లో ఒక ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని, అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రపర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




**గోదావరి పుష్కరాలు 2027 - అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం:** ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే ఈ పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం, జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకం వంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు. పుష్కరాల కోసం ఘాట్ల అభివృద్ధి, వసతి సౌకర్యాల పెంపు, రివర్ ఫ్రంట్ అందాలను తీర్చిదిద్దడం, డిజిటల్ సేవలు, మౌలిక వసతుల కల్పన, సమగ్ర ప్రచార కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ట్రావెల్ ట్రేడ్‌తో సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి ఏపీ పర్యాటక శాఖ కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా పరిచయం చేసేందుకు ఐఏటీఓ సభ్యులు కలసిరావాలని కోరారు. టూర్ ఆపరేటర్లు, ఇతర భాగస్వాముల మద్దతుతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, గోదావరి పుష్కరాలు 2027ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక చారిత్రక పర్యాటక, సాంస్కృతిక ఉత్సవంగా తీర్చిదిద్దగలమని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్ లో విశాఖపట్నంలో ఐఏటీఓ వార్షిక సదస్సు:** ట్రావెల్ రంగానికి చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా ఏపీ పర్యాటక శాఖ, ఐఏటీవో సంయుక్తంగా 2026 సెప్టెంబరు 10 నుండి 13 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తోన్న ఐఏటీఓ వార్షిక సదస్సుకు రావాలని మంత్రి దుర్గేష్ టూర్ ఆపరేటర్లకు ఆహ్వానం పలికారు.. ఈ సదస్సు ద్వారా దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటక నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అవకాశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, భాగస్వామ్య ఒప్పందాలు చేసుకునేందుకు మంచి వేదిక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వాములు మరియు టూర్ ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం, ప్రచార మద్దతు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం పాత్రికేయులతో జరిగిన సమావేశంలో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పర్యాటక రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులకు సంబంధించిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఐఏటీవో ప్రతినిధులు రవి గోసేన్, రాజ్ నిష్ కైస్త్రా, రాజీవ్ మెహ్రా, సంజయ్ రజ్దన్, సునీల్ మిత్రా, దీపక్ భట్నాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతికి రక్షణ.. భవితకు భరోసా

విజయవాడ, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్): గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, నృత్యరీతులను పరిరక్షించడంతో పాటు గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. మల్లిఖార్జున నాయక్ తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గిరిజన సంక్షేమ శాఖ, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైబల్ డాన్స్ ఫెస్టివల్, ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఆయన మాట్లాడారు. సంస్కృతిని కాపాడుకుంటూనే ఆధునిక విద్యను అభ్యసించడం ద్వారా గిరిజనుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



గిరిజన కళలకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మల్లిఖార్జున నాయక్ తెలిపారు. ధింసా నృత్యం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడంలో గిరిజన సంక్షేమ శాఖ కృషిని అభినందించిన ఆయన, ఇతర గిరిజన నృత్యాలు, కళారూపాలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన కళాకారుల పూర్తి వివరాలతో డేటాబేస్ రూపొందించడంతో పాటు సంప్రదాయ సంగీత వాయిద్యాలను సేకరించి భద్రపరుస్తామని, వర్ధమాన కళాకారులు, శిక్షకులకు శిక్షణ అందించి ప్రోత్సహిస్తామని తెలిపారు.

గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ కోసం విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి రంగాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ట్రైబల్ రీసెర్చ్ మిషన్ డైరెక్టర్ డా. మందారాణి తెలిపారు. ఆరు గిరిజన భాషల్లో ప్రైమర్లు, నిఘంటువులను ఈ-మాడ్యూల్స్‌గా రూపొందిస్తున్నామని, సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన మాడ్యూల్స్ అందించామని చెప్పారు. గురుకులాల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, ఉన్నత చదువుల కోసం ఐఐటీ మద్రాస్, ఫిజిక్స్ వాలా వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని గురుకులాల కార్యదర్శి గౌతమి తెలిపారు.

గిరిజన కళారూపాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి అన్నారు. ధింసా, కొమ్ముకోయ, సవర ఆర్ట్, చెంచాట, తప్పెటగుళ్లు, లంబాడీ తదితర కళారూపాలకు గుర్తింపు, ప్రోత్సాహం కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 27 లక్షల మంది గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గిరిజన కళాకారులు, విద్యార్థులు, అధికారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## డొంక రహదారుల ప్రతిపాదనలు శత శాతం రావాలి

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) : డొంక రహదారుల ప్రతిపాదనలు శత శాతం రావాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయికాంత్ వర్మ ఆదేశించారు. పంట పొలాలకు వెళ్ళుటకు డొంక రహదారులు ఉపయోగపడతాయని అన్నారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, మండల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విబి జి రామ్ జి పనులలో వేతనదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలన్నారు. పంట బీమా శత శాతం చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి అర్హత సాధించుటకు రైతుల నమోదు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ (పి. పి. పి) లో ప్రజల సానుకూల స్పందన పెరగాలని, అందుకు తగిన విధంగా నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.



11 నుండి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

జిల్లాలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఈ నెల 11వ తేదీ నుంచి పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. 11 నుంచి 14వ తేదీ వరకు మరియు 17 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్డేషన్ పెండింగ్ ను ఇందులో ప్రధానంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.

64,067 కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు ఉన్నాయని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు ఇందులో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి పి. శేష శ్రీ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

## కొలంబియాను కుదిపేసిన భారీ భూకంపం.. 69 మంది మృతి

**కొలంబియా:** పశ్చిమ కొలంబియాలో సోమవారం సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో నమోదైన ఈ భూప్రకంపనల కారణంగా 69 మందికి పైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. అనేక భవనాలు పేకమేడల్లా కూలిపోవడంతో శిథిలాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.



స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం చోకో ప్రాంతంలోని శాన్ జోస్ డెల్ పల్మార్ పట్టణానికి సమీపంలో, భూమికి సుమారు 107 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. భూకంప తీవ్రతకు పెరీరా, కాలి, క్విబ్డో, మనీజల్స్ వంటి నగరాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క పెరీరా నగరంలోనే 18 మంది మరణించినట్లు ఆ నగర మేయర్ మౌరిసియో సలాజర్ తెలిపారు. మనీజల్స్‌లోని చారిత్రక నియో-గోతిక్ కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. భూకంపం ప్రభావం పొరుగు దేశమైన ఈక్వెడార్‌లో కూడా కనిపించింది.

భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పెరీరా, మనీజల్స్, క్విబ్డో సహా ఆరు విమానాశ్రయాలు దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. అనేక ప్రాంతాల్లో విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు స్తంభించాయి. రాజధాని బొగోటాలోని ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు.

**రంగంలోకి దిగిన ప్రభుత్వం :** కొలంబియా నూతన అధ్యక్షుడు అబెర్లార్డో డి లా ఎస్ప్రియెల్లా వెంటనే సహాయక చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ విపత్తు నిర్వహణ విభాగంలో యూనిఫైడ్ కమాండ్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి, నష్టాన్ని అంచనా వేయాలని, బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. తాను స్వయంగా భూకంప ప్రభావిత ప్రాంతమైన పెరీరాలో పర్యటించి, ప్రభుత్వ సహాయక చర్యలను సమీక్షిస్తానని ఎక్స్ వేదికగా తెలిపారు.

"ఈ కష్టకాలంలో ఉన్న కొలంబియా ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఒంటరి కాదు. ప్రభుత్వం మీకు అండగా ఉంది. ప్రభావిత ప్రాంతాల పునర్నిర్మాణానికి అవసరమైన ప్రతి చర్యా తీసుకుంటాం" అని అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. కొలంబియాలో సాధారణంగా చిన్నపాటి భూప్రకంపనలు సంభవిస్తున్నప్పటికీ, 6.0 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపాలు రావడం అరుదు.

## ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ



(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రియాంక తండ్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సాయం చెక్కును ప్రియాంక తండ్రికి అందించారు.

ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రియాంక మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి కఠిన శిక్షలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ప్రియాంక చికిత్స పొందిన సమయంలో ఆసుపత్రిలో అయిన వైద్య ఖర్చులతో పాటు, ఆమె మెడికల్ పీజీ సీటుకు సంబంధించిన ఫీజు ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కష్ట సమయంలో ప్రియాంక కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ప్రియాంక కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలా తోడుగా ఉంటామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి

విజయవాడ, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్): దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అనే నేను' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె. ఎస్. విశ్వనాథన్ పిలుపునిచ్చారు. 2047 నాటికి స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అప్పటికి వ్యక్తిగా, తమ ప్రాంతంగా, రాష్ట్రంగా, దేశంగా ఎలాంటి అభివృద్ధిని సాధించాలనుకుంటున్నారో ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయాలని కోరారు. అలాగే రాష్ట్ర, దేశ అభివృద్ధిలో తాము ఏ విధంగా భాగస్వామ్యం కావాలనుకుంటున్నారో 'అనే నేను' శీర్షికతో పోస్టు చేసి తమ సంకల్పాన్ని వెల్లడించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవంలోగా ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలని ఆయన కోరారు.

## శ్రీవారి భజనల పేరడీ

నెల్లూరు(జర్నలిస్ట్ ఫైల్): నెల్లూరులో డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా చేపట్టిన నిరసనలో శ్రీవారి భజనలు, గోవింద నామాలను పేరడీ చేస్తూ అపహాస్యం చేశారంటూ వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిపై జనసేన పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారనే అభియోగంతో సోమవారం తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదును అందజేశారు.

ఈ విషయంపై జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. దేవుడి నామాలను పేరడీలతో కించపరిచేవారిపై చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ క్రమంలో జనసేన నేతలు ఫిర్యాదు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్ రాయల్ ఈ ఫిర్యాదు అందజేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, డీఎస్సీ నిరసన దీక్షలో పవిత్రమైన గోవింద నామాలను పరిహసించడం సనాతన ధర్మాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ చర్య హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన ఎమ్మెల్సీతో పాటు ఇతరులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సైతం తక్షణమే స్పందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, నాయకులు హేమ కుమార్ కిశోర్, మనోజ్, సాయి దేవ్, సాయి, పురుషోత్తం, ఆది తదితరులు పాల్గొన్నారు. మత విశ్వాసాలను కించపరిచే ఇటువంటి చర్యలను ఎంతమాత్రం సహించకూడదని, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రస్తుతం వైసీపీ నిరసనలు నిర్వహిస్తోంది.

# తాడ్వాయిలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**- యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..**
**- యువజన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్**



**తాడ్వాయి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** తాడ్వాయి. తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 66 పార్టీ ఆవిర్భావ పార్టీ దినోత్సవం సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పాముల ప్రశాంత్ గౌడ్ జెండా ఆవిర్భావం చేసి అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మండలంలోని వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లా డుతూ, పార్టీకి పట్టుకొమ్మలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరే విధంగా యూత్ అధ్యక్షులు చర్యలు తీసుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన అవగా హన కల్పించాల్సిన బాధ్యత యూత్ నాయకులదే అన్నారు. గ్రామాలలో పార్టీ అంతర్గతంగా బలపడాలంటే యువజన కాంగ్రెస్ నాయ కులు ముందుండి పార్టీని నడిపించాలని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన యువజన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సమిష్టిగా అందరం కలిసి పార్టీ బలోపేతం చేయాలని, రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారు సంజీవులు, మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గైని శివాజీ, మాజీ యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రావు, ప్రసాద్ రావు, అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆదివాసీ చట్టాల అమలుకై పోరాటం కొనసాగించాలి

**అలిండియా ట్రైబల్ ఫోరమ్ (ఏ.ఐ.టి.ఎఫ్) కొత్తగూడ మండలం**




**ఏటూరునాగారం, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆదివాసీ చట్టాల అమలుకై పోరాటం కొనసాగించాలని "ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" సందర్భంగా "అలిండియా ట్రైబల్ ఫోరమ్" (ఏ.ఐ.టి.ఎఫ్) కొత్తగూడ మండలం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసులు రాజ్యాంగబద్ధంగా సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీపై ఉందని శ్రీశైలం పేర్కొన్నారు. ఆదివాసీ చట్టాల సవరణ పేరుతో ఆదివాసుల హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులకు సంబంధించిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఐక్యంగా పోరాడాలని అన్నారు. పోరాటం ఆదివాసులకు కొత్త కాదని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులు తమ హక్కుల కోసం చారిత్రాత్మకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి పోరాట వీరుల స్ఫూర్తితో ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ చట్టాలు, హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధమైన, శాంతియుత ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి

**ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ఆదివాసి సంఘాల నాయకులు**



**ఏటూరునాగారం, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆది వారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రపంచ ఆదివాసి దినోత్సవ" వేడుకల్లో ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా ఆదివాసీల ందరికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,ఆదివాసీల హక్కుల కోసం ఎంతో మంది వారి జీవితాలను తాగ్యం చేశారని వారు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రపంచంలోని ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా ఆదివాసీలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా "ఆత్మ" కమిటీ చైర్మన్ చిటమట రఘు,ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకిడి నరసింహా స్వామి,ఆదివాసి సంఘాల నాయకులు,జిల్లా నాయకులు లక్కీ,అధికారులు, తదితర నాయకుల పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యువజన కాంగ్రెస్ 66 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏటూరునాగారం,ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం "యువజన కాంగ్రెస్ పార్టీ 66వ ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమం నిర్వహించగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా సూర్య విచ్చేసి యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులందరూ పార్టీ బలోపేతానికి ఇంకా కష్టపడుతూ ములుగు జిల్లాలో యువజన కాంగ్రెస్ తరఫున ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమానికి బాధ్యత వహించాలి.అలాగే,మన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ ప్రతిపక్షనేత శ్రీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు శ్రమించాలని మనవంతు కృషిచేస్తూ ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్-నల్లెల.భరత్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు-నాంపల్లి.సుమన్,టౌన్ ప్రెసిడెంట్-అభి,జిల్లా కార్యదర్శి-మేకల.రాజేష్,మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు-కుక్కల నాగరాజు, నాయకులు వంశీ,రాకేష్ వివిధ మండలాల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం

**అందచేసిన యూనియన్ నాయకులు**



**మంచిర్యాల ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి ఆటో కార్మికుల సమస్యల పై వినతి పత్రం అందజేసిన ఆటో ఐకస నాయకులు పొట్ట మధుకర్, చెల్ల విక్రమ్ సుద్దాల రాజ్ కుమార్, కట్ట రాంకుమార్, తగరం శ్రీనివాస్ ఎండి హబీబ్ ఆటో ఐ కా స మంచిర్యాల కమిటీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల వివిధ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి (17)పదిహేడు అంశాలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయమైన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి సంబంధించిన శాఖ మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఇస్తామని అన్నారు మీరు తీసుకున్న దశల వారి ఉద్యమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యే దిశగా అధికారులకు సూచిస్తామని తెలియజేశారు, సానుకూలంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే కి వారి సమయం తీసుకొని ఐకాస సభ్యులను వెంటబెట్టుకొని తీసుకువెళ్లిన అధ్యక్షులు తూముల నరేష్‌కి ఐకాస సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకాస సభ్యులు పొట్ట మధుకర్ చేల్ల విక్రం సుద్దాల రాజు కట్ట రాం కుమార్ తగరం శ్రీనివాస్ ఎం డి హబీబ్ తదితర నాయకులు పాల్గొన్నారు..

**బీచుపల్లి పుష్కర ఘాట్‌లోకి మొసలి..**

## పురోహితుడి పూజలతో ఆసక్తికర ఘటన

**- మొసలిని చూసి భయాందోళన..**
**వరుణ దేవుడి వాహనంగా భావించి పూజలు చేసిన పురోహితుడు**



**గద్వాల, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి కృష్ణా నది పుష్కర ఘాట్ వద్ద ఆదివారం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నదిలో ఉండాల్సిన ఓ మొసలి పుష్కర ఘాట్ సమీపంలోని భవనం వద్దకు రావడంతో అక్కడికి వచ్చిన భక్తులు, సందర్శకులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే అనంతరం చోటుచేసుకున్న పరిణామం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆదివారం వరుస సెలవులు కావడంతో బీచుపల్లి పుష్కర ఘాట్‌కు భక్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నది ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తున్న సమయంలో నదిలో నుంచి ఓ మొసలి ఘాట్ పరిసరాల్లోకి చేరుకుంది. అక్కడి నుంచి సమీపంలోని ఓ భవనం వద్దకు రావడంతో స్థానికులు, భక్తులు అప్రమత్తమయ్యారు. విషయం తెలుసుకున్న పుష్కర ఘాట్ పురోహితుడు అనిల్ శర్మ అక్కడికి చేరుకుని మొసలికి దూరంగా కూర్చొని మంత్రాలు జపిస్తూ పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పుష్పాలతో పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ దృశ్యాలు అక్కడున్న వారిని ఆకట్టుకున్నాయి. మొసలిని వరుణ దేవుడి వాహనంగా భావించి పూజలు నిర్వహించినట్లు పురోహితుడు అనిల్ శర్మ తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు పేర్కొన్నారు. కాగా, నదీ తీర ప్రాంతాల్లో మొసలి సంచారం నేపథ్యంలో భక్తులు, పర్యాటకులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మొసలి కనిపించినప్పుడు దాని దగ్గరకు వెళ్లకుండా, దానిని తాకకుండా సురక్షిత దూరం పాటించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## అబ్కారి శాఖ గౌడ కులస్థుల దాడులు ఆపాలి..

**కామారెడ్డి జై గౌడ ఉద్యమ అధ్యక్షుడు రాంగోళ్ళ మురళి గౌడ్..**



**తాడ్వాయి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** తాడ్వాయి..జిల్లా వ్యాప్తంగా గౌడ కులస్తులపై అబ్కారి శాఖ గౌడ కులస్తులపై జరుపుతున్న దాడులను వెంటనే ఆపాలని కామారెడ్డి జిల్లా జై గౌడ మా అధ్యక్షుడు రంగోళ్ల మురళి గౌడ్ డిమాండ్ చేశారు. కళ్ళు కల్తీ జరుగుతే చర్యలు తీసుకోవాలని అంతేకానీ దాడుల పేరుతో గౌడ కులస్తుల భయ భ్రాంతులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైం లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి గ్రామంలో మూడేకరాల భూమి ఈతలను పెంచుకునేందుకు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కల్లులో కల్తీ జరుగుతే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అని దాడుల పేరుతో గౌడ కులస్తులు భయభ్రాంతులకు గురి చేయొద్దు అన్నారు. ఈత వనములు పెంచుకునేందుకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను భూమి లను వెంటనే కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అబ్కారి శాఖ ప్రతి సంవత్సరం 50,000 మొక్కలు పెంచుతుందని ప్రకటన చేస్తుందని అవి ఎక్కడ ఉన్నాయో చూపించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. మద్యం మాఫియా ఇచ్చే మామూళ్లకు తొలగి గౌడ వృత్తిని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దాడులు వెంటనే ఆపకపోతే జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దాడులను వెంటనే ఆపకపోతే జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో కల్లు దుకాణ్లు మూసివేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!

**- అధ్యక్షునిగా సబ్బాని కృష్ణ హరి ఎన్నిక!**



**కామారెడ్డి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం2026-29 గాను శనివారం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి ప్రధాన కార్యదర్శిగా గుర్రపు నరసింహస్వామి కోశాధికారి అల్వాల గోపాల్ ఉపాధ్యక్షులుఅల్వాల సతీష్,దూస వెంకటస్వామి పడిగే శ్రీనివాస్ కైరంకొండ రమేష్ సహాయ కార్యదర్శులుగ నక్కశ్రీనివాస్ బండకింది .రాజేశం జోగ్రిగల నరసయ్య మామిడాల వెంకటస్వామి లు లను ఎన్నుకోవడం జరిగింది. ఓటు హక్కును వినియోగించుకోవడానికి సంఘ సభ్యులు బారులు తీరారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించవలసి ఉండగా ఓటు వేసుకోవడానికి వచ్చిన వారందరికీ ఓటు హక్కు కల్పించడంతో మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికలలో 899 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.ఎన్నికైన పద్మశాలి సంఘ కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు.ఓటు వేసిన సభ్యులందరికీ, ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల అధికారి సిద్ధి రాములు, నాగభూషణం (న్యాయవాదులు) గోవర్ధన్‌లకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గకమిటీ ధన్యవాదాలు తెలపారు.

## అడివి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

**తాడ్వాయి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో శనివారం రాత్రి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు మొక్కజొన్న పంటపై అడవి దాడులు మూకుమ్మడిగా దాడి చేసి పంటమొత్తం నాశనం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.సుమారు అరఎకరంలో పంట నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. చేతికొచ్చిన పంటను అడవి పందులు నాశనం చేస్తున్నాయని బాధితునికి ఫారెస్ట్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని,అడవి పందుల బారి నుండి పంటను రక్షించే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు కోరారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక చేయూత



**హైదరాబాద్, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** కల్లేపల్లి గ్రామంలో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మైల బాబుకు తన చిన్ననాటి, కల్లెపల్లి పాఠశాల 7వ తరగతి 2001-02 బాల్య మిత్రబృందం అందరూ కలిసి రూ 18000 /- హాస్పిటల్ ఖర్చులకోసం అందించడం జరిగింది. తను అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉండటం మమ్మల్ని ఎంతో భావించిందని తన త్వరగా కోలుకోవాలని మిత్ర బృందం అందరూ ఆకాంక్షించారు .అలాగే తనకు తోడ్పాటు అందిస్తామని, ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు.

## అంగరంగ వైభవంగా ఆషాఢ మాసం బోనాలు...

**ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో బోనాలు ఎత్తుకొని శివసత్తుల పునకలతో డప్పు దర్వులతో ఘనంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించారు....**



**మంచిర్యాల ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రదగాంబల బస్తీ కౌన్సిలర్ దామ్మెర విజయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాల పండుగ కు మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి పాల్గొని బోనం ఎత్తి సందడి చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవ్సరాలుగా ఆషాఢ మాసంలో బస్తీ ప్రజలందరం కలసి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని.నిష్ఠ నియమాలతో బోనాలు అమ్మవార్లకు సమర్పించి అందరూ సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో,పడి పంట పిల్ల పాపలతో ఆయురారోగ్యాలతో, చల్లగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు.

**బెల్లంపల్లి 1 టౌన్ ఎస్సైగా**

## డి. రామకృష్ణారావు బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఇటీవల నెన్నెలా పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయి ఆదివారం డి. రామకృష్ణారావు మంచిర్యాల జిల్లాబెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన 1 టౌన్ సిఐ కె. శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని, నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బెల్లంపల్లి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నూతన ఎస్సై డి. రామకృష్ణారావు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా, క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని, ప్రజలకు సేవ చేస్తానని, బెల్లంపల్లిలో శాంతిభద్రతలను కాపాడతాననిలి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1 టౌన్ PS సిబ్బంది పాల్గొని నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# పల్లె గడ్డ తండాలో క్షుద్ర పూజల కలకలం

**- క్షుద్ర పూజలు భూ వివాదం కోసమా?**
**- గుప్తనిధుల కోసమా..!**
**- భయాందోళనలో గ్రామస్తులు..**

**తాడ్వాయి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** తాడ్వాయి మండలంలోని పల్లె గడ్డ తండాలో క్షుద్ర పూజల కలకలం లేచింది శనివారం రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పల్లె గడ్డ తండాకు ఆనుకొని వున్నా రుక్మాయపల్లి పురాతన గడి వద్ద క్షుద్ర పూజలు చేసినట్టు ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్కడ రెండు గుంతలలో ఆ గుంతల్లో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, కొబ్బరికాయ, తో పాటు క్షుద్ర పూజలకు సంబంధించిన వస్తువులను అక్కడ ఉంచినట్లు గ్రామస్తులు తెలిపారు. రుక్మాయపల్లి గడి వద్దకు అర్ధరాత్రి ట్రాక్టర్లలో కొందరు వచ్చి క్షుద్రపూజలు నిర్వహించినట్లు తాడ్వాయి మండలంలోని పల్లెగడ్డ తండాలో వాసులు ఆరోపణలు తీవ్ర కలకలం రేపింది. పల్లె గడ్డ తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం పల్లె గడ్డ తండాకు పక్కనే 50 ఏండ్ల క్రితం ఆ గడి ఉన్న ప్రాంతంలో రుక్మయ్యపల్లి అనే గ్రామం ఉండేది. ఆ రోజుల్లో గడి సమీపంలో కొందరు తవ్వకాలు జరపడంతో ఊరికి తీవ్రమైన గత్తర సోకి, ఊరు ఉరే లేకుండా పోయిందని అన్నారు. గతంలో ఒక వ్యక్తి అక్కడ మొరం తవ్వగా, ఆయన ఇంటోని ఆవు పాలు పిండితే రక్తం కారిందిదన్నారు, ఆ గడిలో ఎవరైనా దీపం సైతం వెలిగిస్తే వెలగదని , ఆ గడి లోనికి వెళ్లడానికి ఎవరు కూడా ధైర్యం చేయలేరని, రాత్రి అటు వెళ్లాలంటే ఎవరు ధైర్యం కూడా చేయలేరని తండావాసులు అన్నారు. అప్పటినుంచి ఆ గడి జోలికి ఎవరూ వెళ్లడం లేదని తండావాసులు భయాందోళనతో చెబుతున్నారు.

**గుప్త నిధుల కోసం చేశారా..!**

**భూ వివాదం కోసం చేశారా అన్నది ప్రశ్న అర్థంకం..!**

గడి స్థలం పై గత కొన్ని నెలలుగా భూ వివాదం నడుస్తోండగా శనివారం రాత్రి ట్రాక్టర్లలో కొందరు వచ్చి పూజలు చేసి వెళ్లినట్టుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అర్థ రాత్రి సమయంలోనే ఒకేసారి అంతమంది వచ్చి ఉదయం ఒక్కరు కనిపించకుండా వెళ్లిపోవడం వెనుక పట్ల తండా ప్రజలు పలు తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గడి ముందు, రెండు గుంతలు తీసి అందులో క్షుద్ర పూజలు చేసినట్లుగా ఆనవాలు కనిపిస్తున్నయన్నారు.దీనిపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్షుద్ర పూజలు వివాదంలో ఉన్న భూమి కోసమా



లేదా గుప్తనిధుల కోసం చేశారా అని అనుమానాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పల్లె గడ్డ తాండ ప్రజలు ఆదివారం పోలీస్ స్టేషన్కుకు వచ్చి ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు ఈ విషయమై విచారణ చేపట్టి ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తండావాసులు డిమాండ్ చేశారు. ఇవి మూఢనమ్మకాల లేదా క్షుద్రపూజల పేరుతో తండాలో తాండా ప్రజల్లో భయా ఆందోళనలతో సృష్టించాలని కోసంలో ఎవరైనా చేసి ఉంటారా అనే విషయం తెలియక తాండావాసులు తీవ్ర భయాందోళన గురవుతున్నారు.

# కాంగ్రెస్‌లోకి రేఖ్యతాండ సర్పంచ్,వార్డు సభ్యులు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

### కడ్తాల్‌లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం



**కడ్తాల్ ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో రేఖ్యతాండ గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యులు,పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రేఖ్యతాండ గ్రామపంచాయతీ సర్పంచ్ పాత్లావత్ లక్ష్మి శ్రీధర్,వార్డు సభ్యులు లలిత,శ్రీను,ఎస్.విజయ, కృష్ణ ఉన్నారు.ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలనను కొనసాగిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి మరింత మందిని పార్టీతో అనుసంధానం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్,వార్డు సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో కృష్ణ, శ్రీను, గంగులు, సోమ్లా, దాస్య, రమేష్, రవి, గణేష్, నరేష్, పాండు, కిరణ్, వాసు, హరి, వినోద్, పవన్, శ్రీధర్ తదితరులతో పాటు మండల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సుతారిగూడలో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



**మేడ్చల్, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** మేడ్చల్ సర్కిల్ గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని సుతారిగూడ గ్రామంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో సుతారిగూడ గ్రామం, గుండ్లపోచంపల్లి డివిజన్ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని నాయకులు ఆకాంక్షించారు. అమ్మవారి కృప, దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గరిసెల సురేందర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, చింతల భాస్కర్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, కావలి భాస్కర్, కిషన్, చింతల జైహింద్, చింతల వెంకటేష్, చింతల హరిబాబు, చింతల రాజు, లబ్దిపిర్ల వినోద్ గౌడ్, షబ్బీర్, ప్రవీణ్ కుమార్, నట్టి సాయి, సాకరబోయిన సాయికుమార్, చింతల లక్ష్మణ్, చిల్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: వజ్రేష్ యాదవ్

అలియబాద్ మున్సిపాలిటీలో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు



**శామిర్ పెట్, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తో కలిసి ఆయా ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, రవి, నాయకులు కంఠం కృష్ణారెడ్డి, తుంకీ రమేష్, కిషోర్ యాదవ్, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుడూర్ కిష్టపూర్ డివిజన్ అర్చన కాలనీలో ఘనంగా బోనాలు



**మేడ్చల్, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆషాఢ బోనాల సందర్భంగా మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ -పూడూరు డివిజన్‌లో గల కిష్టాపూర్ అర్చన కాలనీలో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఉదయం ఘటమును ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించడం జరిగింది. అనంతరం కాలనీ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి, నల్లపోచమ్మ అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ,శివాలయం కాలనీల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం

- నీరు వృథాగా కిందికి వెళ్లకుండా గేట్‌వాల్ ఏర్పాటు
- సర్పంచ్ రాయికంటి బిక్షపతి



**కడ్తాల్ ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని పరిధిలోని బీసీ కాలనీ,శివాలయం కాలనీల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఆయా కాలనీలకు సరఫరా కావాల్సిన తాగునీరు కిందికి వెళ్లిపోతుం డటంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నీరు వృథాగా కిందికి వెళ్లకుండా గేట్‌వాల్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రదేశంలో తవ్వకం పనులను గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టారు.గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి సిబ్బంది సహకారంతో పనులను పర్యవేక్షించారు.గేట్‌వాల్ ఏర్పాటు పూర్తయిన అనంతరం నీటి ప్రవాహాన్ని నియంత్రించి,బీసీ కాలనీ,శివాలయం కాలనీలకు తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు నిరంతరం చేపడుతున్నామని సర్పంచ్ పేర్కొన్నారు.తాగునీటి సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టడంపై ఆయా కాలనీల ప్రజలు సర్పంచ్ రాయికంటి బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కానమల్ల నాగరాజ్



**మల్కాజ్‌గిరి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** మల్కాజ్‌గిరిలో ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కానమల్ల నాగరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ ఆషాఢమాసం బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో మల్కాజ్‌గిరి ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బానిస బతుకులు మనకొద్దురా..!

- ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్‌లకు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఘన నివాళి..
- బోడుప్పల్లో 390వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల



**మేడిపల్లి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి 390వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా తెలం గాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92 వ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భం గా వారి చిత్రపటాలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు తెలంగాణ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించబడతాయని, అదేవిధంగా తన తన మాటలనే పాటలుగా మార్చి , ఆ పాటలనే తూటాలుగా పేల్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్, బడుగు,బలహీన, విడత వర్గాలలో చైతన్యాన్ని రగిలించి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని, గద్దర్ చెప్పినట్లు నేటి రాజకీయ వ్యవస్థలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇంకా ఆర్థికంగా, రాజకీయంగా, తొక్కబడుతున్నారని, ఇంకా కొన్ని అగ్రవర్ణాల ముందు బానిసలుగా ఉండకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగంలోని హక్కులను పోరాడి సాధించాలని, ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్ల స్ఫూర్తితో బడుగు, బలహీన, వర్గాల ప్రజలు అన్ని రంగాలలో తమ హక్కులకై పోరాడి రాజ్యాధికారం సాధించాలని బుగ్గ మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరుగుల యాకయ్య, రాపోలు వెంకటేష్, రఘురూపుల మల్లేష్, తలారి సతీష్, సగ్గు నరసింహా, రాజేష్ ,వి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల బందోబస్తుపై పోలీసుల నిఘా



**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** బోనాల పండుగ నేపథ్యంలో పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏడీసీపీ ఉదయ్‌రెడ్డి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలోని బీరప్ప ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి నేరాలు చోటుచేసుకోకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో పోలీసులు నిరంతరం సన్నిహితంగా ఉండాలని డీసీపీ తెలిపారు. సెక్టార్ ఎస్ఐలు ఆలయ నిర్వాహకులు, యువత, సామాజిక ప్రతినిధులు, స్థానిక పెద్దలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ సమస్యలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. సెక్టార్ పరిధిలో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్థానికులు, ఆలయ నిర్వాహకులు సంబంధిత ఎస్ఐకి సమాచారం అందించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. సెక్టార్ ఎస్ఐలు తమ మొబైల్ నంబర్లను ఆలయ నిర్వాహకులు, యువత, సామాజిక ప్రతినిధులకు అందుబాటులో ఉంచాలని, నిరంతరం వారితో సంప్రదింపులు జరుపుతూ తక్షణ సమాచారం సేకరించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బద్దం కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాగం నాగేందర్‌యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి, పూలమాలలతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల రాఘవరావు, డోకూరి రాంమోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, టిల్లు, రవి, మహేందర్‌రెడ్డితో పాటు శ్రీ రామాలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొని రాగం నాగేందర్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గోపనపల్లిలో పోచమ్మ తల్లి బోనాలు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** గోపనపల్లిలోని దేవుని గుట్టపై వెలసిన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. బోనాల సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయంలో భాగంగా కోడిపుంజులు, మేకపోతులను బలివ్వడం జరిగింది. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో పాటు ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీంద్ర ప్రసాద్ దూబే, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి నరసింహ, కార్యదర్శులు నర్సింగరావు, పోచయ్య, సభ్యులు సత్యనారాయణ, రాజేందర్, రాజకిరణ్ దూబే, రంగస్వామి, అంజయ్య తదితరులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## సైదాబాద్‌లో భక్తిశ్రద్ధలతో బోనాల పూజలు

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**సైదాబాద్ ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని సైదాబాద్‌లోని ఆలయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,కడ్తాల్ మండల నాయకులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో పరిసరాలు సందడిగా మారాయి.ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,భక్తులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్ పోచమ్మకు మాజీ మేయర్ ప్రత్యేక పూజలు



**అడ్డగుట్ట, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా లాలాపేట్‌లోని పోచమ్మ దేవాలయాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి ఆదివారం దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో బండ చంద్రారెడ్డితోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి ఏర్పాట్లు చేశారని నిర్వాహకులను వారు అభినందించారు.

# బోడుప్పల్ సర్కిల్‌లో కన్నుల పండుగగా సాగిన బోనాల జాతర

- బోడుప్పల్ సర్కిల్‌లోని పలు డివిజన్లలోని అమ్మవారి ఆలయ ప్రాంగణాలలో అమ్మవారలకు ప్రత్యేక అలంకరణలు, పూజలతో నైవేద్యాలు సమర్పించి సాంప్రదాయ పద్ధతులలో భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు.
- వివిధ ప్రాంతాలలో పలు దేవాలయాలను సందర్శించిన పలు రాజకీయ పార్టీల నాయకులు



**మేడిపల్లి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో జరిగిన ప్రత్యేక బోనాల పూజా కార్యక్రమాలలో వివిధ ప్రాంతాల స్థానిక నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సామాజిక సంఘాల ముఖ్యులు తమ తమ ప్రాంతాలలో బోనాలను భక్తి, సాంప్రదాయం, పర్యావరణ పరిరక్షణ సందేశంతో సాగింది.

ప్రధాన అతిథులు, హాజరైన నాయకులు.. తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. భక్తి భావాలను కాపాడుతూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.పండుగలు,ఉత్సవాల అనంతరం వచ్చే వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం మన బాధ్యతని వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

**జక్కా వెంకటరెడ్డి... మాజీ మేయర్, బి(పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్) బిఆర్ఎస్ నాయకులు..** పీర్జాదిగూడ బోనాల పండుగ సందర్భంగా నగర పరిధిలోని శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయాలను మాజీ మేయర్ శ్రీ జక్క వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని, అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

**తుంగతుర్తి రవి పీర్జాదిగూడ డివిజన్ అధ్యక్షులు..** డివిజన్లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పీర్జాదిగూడ డివిజన్ ప్రజలకు బోనాల పండుగ"శుభాకాంక్షలు తెలిపారు.



**ఎ. శైలజ బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్..** భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించారు.పూజా సామగ్రి, అలంకరణ వస్తువులను రోడ్లు, చెరువులు,ఇతర బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రత్యేక సేకరణ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. పురప్రముఖులు,రాజకీయ నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే స్థానిక అభివృద్ధి సాధ్యమని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శైలజ సందర్భంగా కోరారు.

**సామాజిక భాగస్వామ్యం..** వివిధ కాలనీల నుంచి వచ్చిన భక్తులు, మహిళా మండలి సభ్యులు, యువజన సంఘాల సభ్యులు ఉత్సవాలలో పాల్గొన్నారు

### కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో
# ఆదివాసీల హక్కులను కాపాడుకుందాం

- భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- కొమరం భీమ్ విగ్రహావిష్కరణలో మంత్రి సీతక్క

**అశ్వారావుపేట ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** కొమరంభీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులను కాపాడుకుందామని రాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణనీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమ శాఖామంత్రి దానసరి అనసూయ(సీతక్క) అన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిషణ కార్య క్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమానికి పాల్గొన్న మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ముడ్యాన్స్ లతో ఆది వాసీప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, అశ్వా రావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదిత రులు ఆదివాసీప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావు పేటప్రధాన కూడలికి చేరుకున్నారు. ప్రధానకూడలిలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి ఆవిష్కరించి భీమ్ విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు.



**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..** ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వా రావు పేటలో భీమ్ విగ్రహాన్నిఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వ హిం చడం అభినందనీయమన్నారు. ఆదివాసీ పోరాట చరిత్రలో ఎంతో గొప్పదన్నారు. కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ చేసిన పోరాటం నుంచిబ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరిసీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకం గా కొమరం భీమ్ చేసిన పోరాటాల వరకు ఆదివాసీలుతమ హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిరంతరం పోరాడాలని తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం తోపాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసంప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఏకులానికి, ఏ ప్రాంత ప్రజలు వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయం గా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని స్పష్టం చేశారు. ఆదివాసీప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకు నేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలన్నారు. పేదలు, చదువు లేనివారు తమ సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపిగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోం దని తెలిపారు. అశ్వారావుపేట నియోజక వర్గంలో ఇప్పటి వరకువివిధ శాఖల ద్వారా సుమారు రూ.1.200కోట్ల విలువైన అభివృద్ధి పనులుప్రారంభించినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్, గిరిజనసంక్షేమం, పంచాయ తీరాజ్, రోడ్లుభవనాలశాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్నిఅభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు తరవంతె సహకారం అందిస్తామన్నా రు. కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు.ఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబంసమాజం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండు



గలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమన్నారు. మనభాష, వేషం, సంస్కృతి సంప్రదాయాలే మన గుర్తింపు, వాటినికాపాడు కుంటూ భావితరాలకు అందించాలి అని మంత్రి పిలుపునిచ్చారు.

**ఆదివాసీ సమాజాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే**

ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం,విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతోనేఅనేక సంవత్సరాలుగా కృషి చేస్తు న్నామని తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవనవిధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం, గిరిజన విద్యా వికాశం భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందిం చాలనిమంత్రి సీతక్కను కోరారు.

**ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత : కలెక్టర్**

ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ అంకిత్తెలిపారు. ఆదివాసీదినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీం, రాంజీగోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీదినోత్సవం సందర్భంగా నిర్వ హిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడం తోపాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసినాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### సంస్కృతి సాంప్రదాయాను పాటించడలో
# ఆదివాసీ గిరిజనులకుప్రత్యేక స్థానం ఉంది

- గిరిజనుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నామం
- గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే, కలెక్టర్



**భద్రాచలం ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** సంస్కృతి, సాం ప్రదాయాలను ఆచార వ్యవహారాలను పాటించడంతో ఆదివాసీ గిరిజనులకు ప్రత్యేక స్థానం ఉందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భద్రాచలం లోని ఆదివాసీ గిరిజన భవనంలో ఆదివారంనిర్వహించిన కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లూరి సీతా రామరాజు, గంటల దొర మల్లుదొర, కొమరం భీంవంటి ఎందరో ఆదివాసుల ప్రాణత్యాగాల ఫలితంగా 1982లో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసీదినోత్సవం ఆగస్టు 9న తీర్మానం చేసినందుకు ఈరోజు నుండి ప్రపంచం మొత్తం ఆదివాసీతెగలు, గిరిజనులువారివారి సాంప్రదాయాల పరంగా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారన్నారు. ఆదివాసీల సంక్షేమానికిఐటిడిఏ ఎంతో కృషిచేస్తుందని, పిఓ రాహుల్ బాధ్యతలుచేపట్టిన తర్వాత విద్య, వైద్యం వ్యవసాయం మౌలిక వసతుల కల్పనకు ఎనలేని కృషిచేశారన్నారు. చదువు తోపాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందడానికి క్రీడా మైదానాలు ఐఐటీ లో సీటు సంపాదించినవిద్యార్థులకు ల్యాప్టాప్లు అందచేయడం తోపాటు పై చదువులకు ఆర్థికసహాయం అందించిన వారికి అన్ని విధాల సహకారం అందించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి తన వంతుసహకారం అందిస్తానని ఏజెన్సీలో ఉన్న చట్టాలు పరిరక్షిస్తామన్నారు. అనంతరం ఐటిడిఏపిఓ బి.రాహుల్ మాట్లాడుతూ ఐటిడిఏగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక విధాల కృషిచేశానని, చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతానికి ఉద్దీపకం ఒకంటి రెండు ప్రవేశపెట్టడంతో పిల్లల చదువు మెరుగు పడటంతోపాటు ఈ సంవత్సరం జిపిఎస్ పాఠశాలలో కొత్తగా



800మంది పిల్లలు చేరారన్నారు. కెరీర్గైడెన్స్ప్రతి పాఠశాలలో ప్రారంభించి ప్రత్యేకంగా ఒక రోజు పిల్లలతో కెరీర్గైడెన్స్ సంబంధించిన అంశాలు ఉపాధ్యాయుల చేత బోధించడం జరుగు తుందన్నారు. కాంపిటేటీవ్ పరీక్షలు సిద్ధమైన యువతీ, యువకులకు గ్రంథాలయాల అభివృద్ధికి బిల్డింగుల నిర్మాణం పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ట్రైబల్ మ్యూజిఎంకు భద్రగిరి మార్కుకు మంచి ఆధరణ లభిస్తుందన్నా రు. నిరుద్యోగ యువతీయువకులకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి 2వేల మందికి వృత్తి నైపుణ్యాలలో శిక్షణ అందిస్తున్నామన్నారు. అనంతరం ఐటిడిఏ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు చందన, సున్నం రాంబాబు, రమేష్, రాధమ్మ, మధుకర్, అరుణకుమారి, సమ్మయ్య, ఉదయ్కుమార్, పవర్వేణు, ప్రభాకర్రావు, మీడియం బాబురావు, కృష్ణదొర, పాయం రవివర్మ, శరత్బాబు, మురళీ, రమేష్, పుల్లయ్య వీరస్వామి, ధర్మ, సుధారాణి, అరుణ, వెంకటరావు, వీరభద్రం, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం

- ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి
- నరసింహులగూడెంలో సీసీ కెమెరాలు ప్రారంభం



**పాలేరు ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అమోఘమని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సర్పంచ్ కలికిణి సరిత ఆధ్వర్యంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, ఇతర సిబ్బంది తో కలిసి ఏసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు ఘోరాలు అన్నింటిని చేదించడంలో సీసీ కెమెరాల పాత్ర అగ్ర భాగాన ఉందన్నారు. ఎలాంటి నేరం జరిగిన ప్రస్తుతం సీసీ కెమెరాలు మీదనే ఆధారపడి దర్యాప్తు చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ సీసీ కెమెరాల నుంచి సేకరించిన డేటా ఆధారంగా అనేక అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు బహిర్గతమవుతున్నాయని తద్వారా నేరస్తులకు శిక్ష పడుతుందన్నారు. గ్రామంలో ఏ అవాంఛనీయ ఘటన జరిగిన ఇకనుంచి ఈ సీసీ కెమెరాలు డేటా ఆధారంగా ఛేదించడానికి అవకాశం ఉందన్నారు. అనునిత్యం గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే వారి కదలికలు శాశ్వతంగా రికార్డు చేయబడతాయని అన్నారు. ఈ సందర్భంగా కెమెరాల ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్, గ్రామస్తులు, ఉద్యోగస్తులు, దాతలు అందరిని ఏసిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలికిని సరిత పాలకవర్గ సభ్యులతోపాటు, ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సైలు జే నాగరాజు, దివ్య, ఇతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి

- అటవీ చట్టాల సవరణకుట్రలను తిప్పికొడతాం
- జల్ జంగల్ జమీన్ హక్కులను కాపాడుకుందాం
- కొమరం భీమ్స్ఫూర్తితో ముందుకు సాగాలి : సాబీర్పాషా



**కొత్తగూడెం ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** అడవి, భూమి ఆత్మగౌరవం కోసం గిరిజనులు సాగించిన వీరోచిత పోరాటాలను కొనసాగిస్తూ హక్కుల పరిరక్షణకు ఏకమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్పాషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సం దర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇల్లందుక్రాస్రోడ్డులోఉన్న విప్లవ వీరుడు కొమరం భీం విగ్ర హానికి సిపిఐ నాయకులతో కలిసి ఆయన పూలమాలలువేసిఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా అడవినే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనుల హక్కులను కాలరా సేలా పాలకుల తీరు ఉందన్నారు. సాగు చేసుకుంటున్న పోడుభూములకు వెంటనేపట్టాలు మంజూరు చేసి గిరిజన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అటవీహక్కుల చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు జరుగుతున్నకుట్రలను ప్రజలంతా కలిసికట్టుగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. జల్,జంగల్ జమీన్కోసం ప్రాణాలర్పించిన భీమ్ వీరోచితపోరాట స్ఫూర్తితో గిరిజనుల ఆత్మగౌరవ రక్షణకు, హక్కుల సాధనకు భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు.

# వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

### : రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి



**పాలేరు ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో జులై 17 అర్ధరాత్రి వృద్ధురాలిని హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన కేసును కూసుమంచి సర్కిల్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన ప్రశాంత్ (26), అదేవిదంగా అతనికి సహకరించిన బాలినిధర్మారం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన సరగండ్ల మహేష్ (20), లను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు వివరాలు ప్రకారం పిండిప్రోలు గ్రామంలో చికెన్ షాప్ నిర్వహిస్తున్న ఐతనబోయిన ప్రశాంత్ కు మద్యం సేవించడం, ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని, తన చికెన్ షాప్ సమీపంలో నివ సిస్తున్న వృద్ధ దంపతులను గమనిస్తూ... వృద్ధురాలు సుగుణ మెడలో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించి వాటిని దోచుకోవాలని పథకం వేసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో జులై 17 న అర్ధరాత్రి సమయంలో, వృద్ధురాలి ఇంటికి వెళ్లిన ప్రశాంత్ బంగారు ఆభరణాలు దోచుకునే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించిందని, దీంతో తన వెంట తీసుకెళ్లిన ఇనుప రాడ్డుతో ఆమెపై దాడి చేసి హత్య చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు చైన్, నల్లపూసల చైన్ సంబంధించిన బంగారు బిళ్లలను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడని తెలిపారు. హత్య అనం తరం దొంగిలించిన బంగారు చైన్ను తన వరుసకు బామ్మర్ది అయిన సరగండ్ల మహేష్కు ఇచ్చి బ్యాంక్లో పెట్టి డబ్బులు తెమ్మని చెప్పగా, మహేష్ ఆ బంగారు చైన్ను తన పేరుతో ఖమ్మంలో ఒక బ్యాంక్ లో తనఖా పెట్టి రూ.1,50,000/- రుణం పొందినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడైందన్నారు.

ఈ కేసు దర్యాప్తు అధికారిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో ఎస్సైలు జగదీష్, సంతోష్, నాగరాజు, హరికృష్ణ, పిఎస్ఐ దివ్య తో ఏర్పాటు అయిన నాలుగు ప్రత్యేక బృందాలు సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాగే సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# మహేష్గౌడ్ని కలిసిన రామలక్ష్మణ్రావు



**కొత్తగూడెం ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్సోషల్మీడియా కోర్డినేటర్ నూతనంగా నియమితులైన సందర్భంగా వీరాపురం రామలక్ష్మణ్రావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్గౌడ్ బొమ్మని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా వారు నన్ను హృదయ పూర్వకంగా అభినందించి, భవిష్యత్ కార్యాచరణపై పలు విలువైన సూచనలుచేశారని తెలిపారు. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య సోషల్ మీడియా ద్వారా బలమైన వారధిగా నిలుస్తూ పార్టీ పురోగతికి శ్రమిస్తానని తెలిపారు.

# మెయిన్ హాస్పటల్లో సూపర్ స్పెషాల్టీ హెల్త్ క్యాంప్

### - 159మంది రోగులకు వైద్య పరీక్షలు



**కొత్తగూడెంసింగరేణి ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ గౌతమ్పోట్రు ఆదేశాల మేరకు సిఎం ఓ ఆర్.కిరణ్రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యో గులు, రిటైర్డ్కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా ఆదివారం సింధు సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వారిచే కొత్తగూడెం మెయిన్ హాస్పటల్లో మెడికల్క్యాంప్ నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపు నందు కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో, ఎంట్రాలజీ వైద్య నిపుణులుసేవలు అందించారు. ఈ సందర్భంగా సిఎంఓ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం విషయంలో ముందు వరుసలో ఉంటుందని, పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్కార్మికులు, వారికుటుంబసభ్యులకు సూపర్స్పెషాల్టీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉద్యోగులు హైద్రాబాద్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా వారిసౌలభ్యం కోసం హైద్రాబాద్లోని అన్నిసూపర్స్పెషాల్టీ ఆసుపత్రుల వారిచే వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతి రెండవ ఆదివారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఈ క్యాంపులను నిర్వహించు కుంటున్నామని, కావునా ఉద్యోగులు,కార్మికులు, వారికుటుంబ సభ్యులు ఈ మెడికల్క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో మొత్తం 159మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించు కున్నారు. అడిషనల్ సిఎంఓ ఉష పర్యవేక్షణలో నిర్వహించిన ఈసూపర్స్పెషాల్టీ మెడికల్క్యాంపులో హెల్త్ ఆఫీసర్ డి.లలిత, మెయిన్హాస్పటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది ఉపేందర్ రావు సేవలు అభినందనీయం

### : జిల్లా జడ్జీ గోకవరపు శ్రీనివాస్



**పాలేరు ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** న్యాయవాద వృత్తిలో రాణించాలి అంటే పేదరికం అడ్డు కాదని, పరి స్థితులు ఎలా ఉన్నా అనుకున్న లక్ష్యాన్ని చేరడమే విజ యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి (జడ్జి) గోకవరపు శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం జిల్లా నేల కొండపల్లి మండలం అప్పల నరసింహాపురం గ్రామా నికి చెందిన యువ న్యాయవాది చిన్నపంగు ఉపేందర్ రావును ఆదివారం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన ఉపేందర్ రావు అవమానాలు ఎదురైన మొక్కవోని దీక్షతో కష్టపడి న్యాయ విద్యను అభ్యసించి సమాజంలో ప్రముఖ న్యాయవాదిగా రాణించడం అభినందనీయం అని తెలిపారు.ఎన్ని కష్టాలు ఎదురైనా పట్టుదలతో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.భవిష్యత్ లో తన సహాయ సహకారాలు ఉపేందర్ రావు కి ఉంటాయని ప్రశంసిస్తూ జ్ఞాపికను అందజేశారు.

### విప్లవ వీరుడు కొమరం భీమ్
# ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

- గిరిజనప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి
- అడవి బిడ్డల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం
- ఆదివాసీల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే



**కొత్తగూడెం ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆదివాసీల హక్కుల రక్షణకు, గిరిజన ప్రాంతాల సమగ్ర వికాసానికి నిరంతర శ్రమిస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొనిఆదివారం ఆయన వేడుకల్లో పాల్గొని ఇల్లందుక్రాస్ రోడ్డు వద్ద ఉన్న పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి అనంతరం మాట్లాడారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం ప్రాణాలు అర్పించిన భీం పోరాట పటిమ ఎందరికో ఆదర్శనీయమన్నారు. ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ భూసమస్యలు, పోడు భూములవివాదాల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుం టూనే వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అమరుల ఆశయ సాధనకుప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు.

# ఘనంగా మాంకాలమ్మ బోనాలు



**కోహెడ, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్) :** ఆషాఢమాసం సందర్భంగా.. బస్వాపూర్లో అదిజాంబవ సంఘం ఆధ్వర్యంలో మాంకాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సంఘం సభ్యులు డప్పు చప్పుళ్ల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామదేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాయపూడి పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** రాయపూడి ఆర్‌డీ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సీ.ఎం. సాయి కాంత్ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర ఉన్నతాధికారులు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, మౌలిక వసతులపై సమీక్షించారు.

ప్రధాన వేదిక, వీఐపీ, ప్రేక్షకుల గ్యాలరీలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, వాహన పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు.

కార్యక్రమ ప్రాంగణంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్, పార్కింగ్ నిర్వహణతో పాటు బారికేడింగ్, సీసీటీవీ నిఘా, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు, విపత్తు నిర్వహణ బృందాల సిద్ధతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

రాష్ట్ర ప్రతిష్ఠకు తగిన విధంగా వేడుకలను సురక్షితంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సాయి కాంత్ వర్మ ఆదేశించారు. పరిశీలనలో అదనపు ఎస్పీ రవికుమార్, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు, సీఆర్‌డీఏ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఎన్ఆర్ఐఐటీ-మ్యాజిక్ బస్ భాగస్వామ్యం



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మధ్య విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించి అవగాహన ఒప్పందం కుదిరింది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయడం ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశమని కళాశాల యాజమాన్యం తెలిపింది.

ఒప్పందంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉద్యోగ సిద్ధత, బృందపని, సమస్య పరిష్కార సామర్థ్యం, వృత్తి మార్గదర్శకత్వం తదితర అంశాల్లో శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించి, మెరుగైన కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకునేలా సహకరించనున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. దోలా సంజయ్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు విద్యా పరిజ్ఞానంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలు అవసరమన్నారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, సామాజిక సంస్థల సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.

మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి దిలీప్ మాట్లాడుతూ, ఉద్యోగ సాధనకు అవసరమైన కమ్యూనికేషన్, వ్యక్తిత్వ వికాసం, బృందపని, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ అందిస్తామని చెప్పారు. విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో శిక్షణ, ఉద్యోగ నియామక విభాగానికి చెందిన జీవన, మౌలాలి పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాలు, వృత్తి అభివృద్ధి, ఉద్యోగ సిద్ధత తదితర అంశాలపై చర్చించారు.

## ఉద్యోగోన్నతిపై సబ్ యూనిట్ ఆఫీసర్ ఉమాకాంత్ బదిలీ



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న శ్రీకంఠ ఉమాకాంత్ ఉద్యోగోన్నతి పై పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు లెక్చరర్ ఇన్ సోషల్ సైన్స్ పోస్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, మైలా అప్పారావు, మలేరియా సిబ్బంది ఉద్యోగోన్నతి పై వెళ్లిన ఉమాకాంత్ కు అభినందనలు తెలియజేశారు.

## తూర్పులో అభివృద్ధి వేగవంతం : ఎమ్మెల్యే నసీర్

- రూ.2 కోట్లతో డ్రెయిన్లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణం
- శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక జామియా నగర్, అరుంధతి నగర్ ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రెయిన్, మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి రూ. 2 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా జామియా నగర్ లో రూ. 1.50 లక్షలతో అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించబోతున్నామని చెప్పారు. అరుంధతి నగర్, మంగళదాస్ నగర్, అంబేద్కర్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాలను కలుపుతూ రూ. 50 లక్షలతో మంచి నీటి పైపు లైను ఏర్పాటు చేస్తామన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రధాన ప్రాంతాల్లో సైతం రోడ్లు నిర్మాణం చేపట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మారుమూల కాలనీలకు మంచినీళ్లు కూడా అందించలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ. 350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వంద కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటున్నామని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని తెలిపారు. తల్లికి వందనం అమలుతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశారన్నారు. ఇప్పటికే గూగుల్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రానికి తరలివచ్చాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీసింగ్ : ఎస్పీ వకుల్ జిందాల్

- ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధ పరిష్కారం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీసింగ్ అందించడమే లక్ష్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ లో అందే ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ లో ఎస్పీ 199 ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.

ఫిర్యాదు పరిష్కారమైన అనంతరం సంబంధిత ఫిర్యాదుదారుడికి సమాచారం అందించి, వారి అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే పిటిషన్‌ను ముగించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలతో సరిపెట్టకుండా అవి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యత, సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ కు వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్వీకరణ, ఇతర ప్రక్రియల్లో జిల్లా పోలీస్ సిబ్బంది సహకారం అందించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు, నిరుపేదలకు ఉపయోగపడేలా గుంటూరులోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్, సాయినగర్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ అభినందించారు. ట్రస్ట్ ప్రతినిధులను ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీసీఎస్ డీఎస్పీ శివాజీ, ఈస్ట్ డీఎస్పీ టి.సీతారాం, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ సీఐ బిలాలుద్దీన్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించాలి

- కలెక్టర్ డా వినోద్ కుమార్



**బాపట్ల జిల్లా మెడికల్ (జర్నలిస్ట్ ఫైల్ ):** యువతకు హెచ్ ఐ వి వ్యాధి వ్యాప్తి మార్గాలు వాటి నివారణ చర్యలు వంటి అంశాల గూర్చి అవగాహన కల్పించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో హెచ్ ఐ వి ఎయిడ్స్ కార్యక్రమం కు సంబంధించి ఐ ఈ సి కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ లవన్న, డి ఎం హెచ్ ఓ డా ఎస్ విజయమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 12 వ తేదీన నిర్వహించనున్న యూత్ డే సందర్భంగా యువతలో హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ పై అవగాహన కల్పించే ఉద్దేశ్యం తో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువత కు ప్రధానం గా హెచ్ ఐ వి వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, హెచ్ ఐ వి పరీక్షలు మరియు ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత కౌన్సిలింగ్ వంటి చికిత్స సేవల లభ్యత హెచ్ ఐ వి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష మరియు అపోహలను నివారించాల్సిన అంశాలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ ఐ వి ఎయిడ్స్ గురించి సరైన సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడం లో యువత పోషించాల్సిన కీలక పాత్రను వివరించారు. యువత ఆరోగ్య అవగాహనకు ప్రతినిధులుగా వ్యవహరించాలని ప్రోత్సాహంచ్చారు. ఆరోగ్యాకరమైన మరియు బాధ్యతయుతమైన ప్రవర్తనను అలవార్చుకోవాలన్నారు. హెచ్ ఐ వి ఎయిడ్స్ కు సంబంధించిన అపోహలను నివారించడం అనవసరమైన సమయంలో వైద్య సలహా పొందడం మరియు వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో డా సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తి జన్మదిన వేడుకల్లో తాడిశెట్టి సోదరుల సేవా కార్యక్రమాలు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్, మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు తల్లి తాడిశెట్టి వెంకటరమణమ్మ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం పట్టాభిపురంలో వృద్ధ మహిళలకు చీరల పంపిణీ, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాలను తాడిశెట్టి మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ఆదర్శ మాతృమూర్తులు పిల్లలకు ఉత్తమ సంస్కారం, దేశభక్తి అందించి సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. తన తల్లి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఇ.వి.వి. యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, మురళీమోహన్ తల్లి వెంకటరమణమ్మను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. వెంకటరమణమ్మ ఇద్దరు రాజకీయ నాయకులను సమాజానికి అందించారని కృష్ణమూర్తి కొనియాడారు. కార్యక్రమంలో తాడిశెట్టి నరసింహారావు, తాడిశెట్టి ఉత్తేజ్, తాడిశెట్టి ఉల్లాస్, అన్నంరాజు సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార సహకార సంఘం కార్యవర్గానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శుభాకాంక్షలు



**పెరవలి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** పెరవలి ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షుడు బొమ్మిడి అంకమ్మరావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఎన్నికకు సంబంధించిన వివరాలను తెలిపారు.

నూతన కార్యవర్గం 2026 జూలై 28 నుంచి 2031 జూలై 27 వరకు పదవిలో కొనసాగనుంది. అధ్యక్షుడిగా బొమ్మిడి అంకమ్మరావు, ఉపాధ్యక్షుడిగా ఒడుగు శ్రీనివాసరావు, కార్యదర్శిగా అవనిగడ్డ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లుగా ఒడుగు శివాజీ, పీతా వెంకట సుబ్బారావు, కత్తి అర్జునరావు, అవనిగడ్డ వీరలంకయ్య, బొమ్మిడి నాంచారయ్య, శ్యాకం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సంఘ సభ్యులందరికీ మెరుగైన సేవలు అందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందే అర్జీలను నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించడంతో పాటు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే ఖాజావలి అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో డీఆర్ఓతో పాటు డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, డేవిడ్, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖాజావలి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు అర్జీలను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు.

పీజీఆర్ఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నందున అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీఏ బిల్లుల అప్‌లోడ్‌కు ఫ్రీజింగ్ తొలగించాలి

- ఆర్థికశాఖకు టీఎన్‌యూఎస్ వినతి

**అమరావతి( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రవ్యాప్తంగా 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ ఎరియర్స్ బిల్లులను అప్‌లోడ్ చేసేందుకు ట్రెజరీలో విధించిన ఫ్రీజింగ్‌ను తొలగించాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) నాయకులు కోరారు. కొందరు ఉద్యోగులు డీఏ బిల్లులను ఆలస్యంగా సమర్పించడంతో ఫ్రీజింగ్ విధించారని, ప్రస్తుతం సక్రమంగా బిల్లులు సమర్పిస్తున్నా వాటిని అప్‌లోడ్ చేసేందుకు అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ఈ సమస్యపై సోమవారం సచివాలయంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి అల్లాడ గౌతంను కలిసి టీఎన్‌యూఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి, ఫ్రీజింగ్ తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని గౌతం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌యూఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.జయరాజు, తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షుడు కోరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై సీబీఐ విచారణ కోరుతూ మైదుకూరులో భారీ ర్యాలీ



**మైదుకూరు(జర్నలిస్ట్ ఫైల్ ):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మెగా డీఎస్సీపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మైదుకూరులో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్, మండల ఉపాధ్యక్షుడు యత్తపు సుబ్బారెడ్డి, మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి,మండల సీనియర్ నాయకులు మాలేపాటి చంద్ర, మాజీ ఎంపీటీసీ మనోహర్ ఆచారి, మండల బీసీసెల్ ప్రతినిధి బండి సుబ్బరాజ, పెసల రవికుమార్ రెడ్డి,జిల్లా మత్స్యకార సంఘం ప్రతినిధి సోమయ్య, జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, స్టేట్ సోషల్ మీడియా ప్రతినిధి రవి శంకర్ రెడ్డి, ప్రశాంత్, రాయుడు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** దేశ నిర్మాణంలో నేను (పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్) అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ థీమ్ తో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, మండల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలలో ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ పై ప్రతీ విద్యార్థికి అవగాహన కల్పించి బాధ్యత గల భావిభారత పౌరులుగా వారు స్వచ్ఛందంగా చేపట్టే కార్యక్రమాలపై వీడియోలు చేయాలని, తద్వారా వారిలో ఉత్సాహం స్ఫూర్తి కలుగుతుందన్నారు. విద్యా సంస్థలలో 15వ తేదీ వరకు నిర్వహించాలని అన్నారు. వీటిని యాష్ ట్యాగ్ లో – అనే నేను, పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ , మై ఇండియా మై విషన్ , ఇండిపిండెన్స్ డే కు ట్యాగ్ చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పరిశ్రమలు, పర్యాటక రంగం, క్రీడలు, ఎస్.జి.ఎస్.డబ్ల్యూ, స్వయం సహాయక సంఘాలు, విబి జి రామ్ జి తదితర విభాగాలలో ఉన్న అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ వరకు విస్తృతంగా చేపట్టాలని అన్నారు.

**15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం**

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు వాడ వాడలా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగరాలని అన్నారు. .

ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సెల్ఫీలు తీసి పంపించవచ్చని చెప్పారు. 14వ తేదీన మొక్కలు నాటాలని చెప్పారు. 14, 15 తేదీల్లో అన్ని ప్రధాన భవనాలను త్రివర్ణ కాంతులతో అలంకరించాలని అన్నారు. ప్రధాన కూడళ్లను సైతం విద్యుత్ కాంతులతో అలంకరించి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తి రగిలించాలని ఉద్బోధించారు.

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ పై విచారణ చేపట్టి ఓటరు నమోదు చేయాలని అన్నారు. ఇందుకు ముందుగా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



### ○ స్టీల్ బ్రిడ్జి వద్ద ఏఎస్ఎల్ సమావేశం

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13న తాడేపల్లి కేఎల్‌రావు కాలనీ సమీపంలోని స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, కలెక్టర్ సీ.ఎం. సాయి కాంత్ వర్మ ఆధ్వర్యంలో సోమవారం అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు.
ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలు, ప్రారంభోత్సవ ప్రదేశం, బందోబస్తు, బాంబ్ డిస్పోజల్ బృందాలు, రిజర్వ్ పార్టీల ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మళ్లింపు మార్గాలు, ప్రత్యామ్నాయ రూట్లు, వీఐపీ కాన్వాయ్ రాకపోకలు, మంత్రులు, ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాలను ఖరారు చేయాలని సూచించారు.
స్టేజ్ ముందు, వెనుక భద్రత, గ్యాలరీలు, ప్రజల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.
సమావేశంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి పార్థసారథి, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ కొల్లా బట్టుల కార్తీక్, మీవీజ కమిషనర్ ఎస్.కె. అలీమ్ బాషా, అదనపు ఎస్పీ ఎ.టి.వి. రవికుమార్, ఎస్ఎస్‌జీ, పోలీస్, ఇంటెలిజెన్స్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, ఫైర్, సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పీవీఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు..



### ○ విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు బ్రాడీపేట 6/2లోని శ్రీ మేధా కళాశాలలో వందలాది మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ పీవీఎన్ మాధవ్ ఏబీవీపీ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో కొనసాగుతూ విలువలకు ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతోందని తెలిపారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.
దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఆయన బృందంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ పీవీఎన్ మాధవ్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గుంటూరు జిల్లాలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.
కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాలపాటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలుగులేటి గంగాధర్, స్థానిక బీజేపీ మండల అధ్యక్షురాలు బెహరా గాయత్రి, కుమార్ గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో ముంపు శాశ్వత నివారణ



- ○ జాకిర్ హుస్సేన్ నగర్ లో డ్రెయిన్ల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధుల మంజూరు
- ○ త్వరలో శంకుస్థాపనకు చర్యలు
- ○ రెండేళ్లలో ప్రతి ఇంటికీ సంక్షేమం, అభివృద్ధి
- ○ మన ఇంటికి -మన నసీర్ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ముంపు శాశ్వత నివారణకు చర్యలు తీసుకున్నామని, జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతంలో మురుగు ఔట్ ఫాల్ డ్రైనేజీ నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం రెండేళ్ల పాలనపై నమ్మకం– ఇంటింటి ప్రచారంలో భాగంగా మన ఇంటికి – మన నసీర్ కార్యక్రమాన్ని స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ లో నిర్వహించారు. తమ ప్రాంతానికి విచ్చేసిన ఎమ్మెల్యే నసీర్ కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. గత వైసీపీ పాలనలో కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోని తమ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు తీసుకొచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల్లో ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల ఇంటికి సంక్షేమాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఎన్నికలలో చెప్పినవే కాకుండా చెప్పని కూడా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా తల్లికి వందనం నిధులు అందిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో చిన్నపాటి వర్షం కురిసినా జాకిర్ హుస్సేన్ నగర్ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమవుతాయని చెప్పారు. తాను ఈ ప్రాంతంలో గెలిచిన వెంటనే మురుగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. త్వరలో డ్రెయినేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అన్వర్, హుస్సేన్, రాజేశ్వరి, మణికంఠ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాల్సిందే

- ○ కొనుగోళ్ల ప్రక్రియలో పొగాకు బోర్డు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
- ○ రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించేది లేదు
- ○ పొగాకు రైతులకు న్యాయం చేసేందుకు సీఎం చంద్రబాబు అన్ని విధాల కృషి చేస్తున్నారు
- ○ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



**అమరావతి , ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్):** పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....గుంటూరు టొబాకో బోర్డులో సహచర మంత్రులు శ్రీ అచ్చెన్నాయుడు గారు, శ్రీ గొట్టిపాటి రవి గార్లతో కలిసి పొగాకు రైతులు, కొనుగోలు వ్యాపారులు, పొగాకు బోర్డు అధికారులతో సమావేశమై పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించాం. రైతులకు న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాలని స్పష్టం చేశాం. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను వ్యాపారులు తప్పనిసరిగా గౌరవించాలని, కొనుగోళ్ల ప్రక్రియలో పొగాకు బోర్డు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించాం. రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశాం. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ. 50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. లో గ్రేడ్ పొగాకు క్వింటా రూ. 1000 రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోంది. రైతులకు ఎప్పుడు కష్టం వచ్చినా అండగా నిలబడింది టీడీపీనే. 2015లో పొగాకు రైతులకు వయాబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి ఆదుకున్నాం. గతేడాది రూ. 300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## వినియోగదారులపై యూపీఐ చార్జీలు ఉండవు

**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్):** దేశంలో యూపీఐ (యూపీఐ) వాడే కోట్లాది మంది వినియోగదారులపై ఎలాంటి లావాదేవీ ఛార్జీలు ఉండవని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. 'ది బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ బిల్, 2026'పై జరిగిన చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యూపీఐ ప్రారంభమైనప్పటి నుండి వినియోగదారులకు పూర్తి ఉచితంగానే ఉందని, భవిష్యత్తులో కూడా పర్సన్–టు–పర్సన్ (పీ2పీ) లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని వెల్లడించారు. వినియోగదారులతో పాటు టీ కొట్లు, కూరగాయల వ్యాపారులు, వీధి వ్యాపారులు, కిరాణా దుకాణాలు నడిపే చిన్న వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలు విధించే ఉద్దేశం ప్రభుత్వానికి



ఎంతమాత్రం లేదని, ఆర్థికవ్యవస్థ వృద్ధికి ఈ చిన్న వ్యాపారులే వెన్నెముక అని ఆమె పేర్కొన్నారు. పార్లమెంట్ బయట ఈ అంశంపై ఎలాంటి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

**పెద్ద వ్యాపారులకే పరిమితం :** ఇటీవల చేసిన 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007' సవరణలపై వస్తున్న సందేహాలను ఆర్థిక మంత్రిత్వ శాఖ నివృత్తి చేసింది. ఒకవేళ భవిష్యత్తులో లావాదేవీలపై నామమాత్రపు ఎండీఆర్ రుసుమును ప్రవేశపెట్టినా, అది సాధారణ తక్కువ విలువ లావాదేవీలకు వర్తించదని తెలిపింది. కేవలం నిర్దేశిత గరిష్ఠ పరిమితిని దాటి లావాదేవీలు నిర్వహించే ఒక పరిమిత వర్గానికి చెందిన బడా వ్యాపారులపై మాత్రమే, డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ఎండీఆర్ కంటే చాలా తక్కువగా ఉండే నామమాత్రపు రుసుము వర్తిస్తుందని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. సామాన్యులు చేసే రోజువారీ డిజిటల్ చెల్లింపులన్నీ ఎప్పటిలాగే ఎటువంటి అదనపు భారం లేకుండా ఉచితంగానే సాగుతాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు మంత్రి సత్యకుమార్ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల అంకితభావం, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆకాంక్షించారు. మాధవ్‌కు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం, శక్తి, ఆరోగ్యం ఆయనకు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో ప్రజా సేవలో ముందుకు సాగుతున్న మాధవ్‌కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## పీవీఎన్ మాధవ్‌కు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మాధవ్ చేస్తున్న కృషి కొనసాగాలని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. పీవీఎన్ మాధవ్‌కు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు, ప్రజాసేవలో మరింత గొప్ప అవకాశాలు లభించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు రాష్ట్ర ప్రగతికి ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు మద్దతు ఇవ్వాలి

### ○ ఉద్యోగ, కార్మిక సంఘాలకు జేఏసీ విజ్ఞప్తి



**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్) :** ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న న్యాయమైన బకాయిల పరిష్కారం కోసం ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ చేపడుతున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలను జేఏసీ నాయకులు కోరారు. ఇందులో భాగంగా సోమవారం పలు రాష్ట్రస్థాయి సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరుతూ లేఖలు అందజేశారు.
టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సాయిచరణ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నల రాజశేఖర్, ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ఆర్టీసీ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వెంకటేశ్వర్లును జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలను వివరించారు. ఆర్టీసీలోని ఇతర ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లను కూడా ఉద్యమానికి మద్దతు కోరుతున్నట్లు జేఏసీ కన్వీనర్లు వై.శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు.

**ఆర్టీసీ ఉద్యోగుల పోరాటానికి మద్దతు**

ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జేఏసీ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయా సంఘాల నాయకులు హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రవాణాశాఖ మంత్రి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు తెలిపారు.

**17, 18న సామూహిక నిరాహార దీక్షలు**

ఉద్యోగుల సమస్యలు సంస్థ భవిష్యత్తు, ప్రజా రవాణా వ్యవస్థతో ముడిపడి ఉన్న అంశాలని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 17, 18 తేదీల్లో రాష్ట్రంలోని 129 డిపోలు, నాలుగు వర్క్‌షాపుల వద్ద సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న అన్ని జిల్లా కేంద్రాల్లో డీపీటీవో కార్యాలయాల వద్ద మహాధర్నాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు ఉద్యమానికి అండగా నిలవాలని జేఏసీ కో–కన్వీనర్లు పి.వి.రమణారెడ్డి, జి.వి.నరసయ్య, ఎస్.వి.శేషగిరిరావు, వై.శ్రీనివాసరావు, సి.హెచ్.సుందరయ్య, ఎస్.కె.జిలానీ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు ఎమ్మెల్సీ ఆలపాటి జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 10(జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో అంకితభావంతో కొనసాగుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న మాధవ్ మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మాధవ్ చేస్తున్న కృషి నిరంతరం కొనసాగాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కోరుకున్నారు.
పీవీఎన్ మాధవ్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని రాష్ట్రానికి, సమాజానికి విశేష సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఆలపాటి చొరవతో రూ.3.54 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం



**తెనాలి( జర్నలిస్ట్ ఫైల్):** తెనాలి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బాధితుల వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 3,54,843 ఆర్థిక సాయం మంజూరైంది. తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో ఈ సహాయం మంజూరైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. షేక్ ఖాదర్ వైద్య ఖర్చుల కోసం రూ. 2,52,834, షేక్ బాజీ వైద్య చికిత్సకు రూ. 1,02,009 చొప్పున మొత్తం రూ. 3,54,843 విలువైన సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, వైద్య చికిత్స కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ చెక్కులను అందజేయగా వసంతం అశోక వర్ధన్, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్, షావుల్ సయ్యద్, దోగుపర్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎంబీఆర్ ట్రేడర్స్ 5వ వార్షికోత్సవం




### ○ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ సీనియర్ నాయకులు ఏనుగ కిషోర్

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్‌లో ఎన్ఎంబీఆర్ ట్రేడర్స్ 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు, వైఎస్ఎన్ సంస్థల అధినేత ఏనుగ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగ కిషోర్ మాట్లాడుతూ ఎన్ఎంబీఆర్ ట్రేడర్స్ ఐదో వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. సంస్థ నిర్వాహకులు వ్యాపార రంగంలో మరింతగా అభివృద్ధి సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ మాట్లాడుతూ ఎన్ఎంబీఆర్ ట్రేడర్స్ యాజమాన్యానికి ఐదో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎంబీఆర్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ నందిగం మహేష్, బందెల, దయాకర్, చందు రామకృష్ణ (ఆర్కే నాయుడు), చందోలు విక్టర్ పాల్ , పలువురు జర్నలిస్టులు, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



**అమరావతి, ఆగస్టు 10 (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేశారు. 17న ఉదయం 9 గంటలకు అసెంబ్లీ భవనంలోని శాసనసభ హాల్లో సమావేశాలు ప్రారంభమవుతాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ భవనంలోని కౌన్సిల్ హాల్లో శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయని గవర్నర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

## బూతుమల్లి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

### ○ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

**వేమూరు( జర్నలిస్ట్ ఫైల్):** ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. "రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా సోమవారం వేమూరు మండలం బూతుమల్లి గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి వారి సమస్యలు, సూచనలను తెలుసుకుని మైటీడీపీ యాప్‌లో నమోదు చేశారు.
బూతుమల్లిలో 858 మంది జనాభా, 243 కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలోని వివిధ వర్గాలకు గణనీయమైన ప్రయోజనం చేకూరిందని ఎమ్మెల్యే తెలిపారు. తల్లికి వందనం ద్వారా 70 మంది విద్యార్థులకు రూ. 10.50



లక్షలు, అన్నదాత సుఖీభవ ద్వారా 233 మంది రైతులకు రూ. 32.62 లక్షలు, పీఎం కిసాన్ ద్వారా 203 మంది రైతులకు రూ. 12.18 లక్షలు అందినట్లు వివరించారు. ఎన్టీఆర్ భరోసా కింద 140 మందికి నెలకు రూ. 6.34 లక్షల పింఛన్లు, డ్వాక్రా తోడు ద్వారా 175 మంది మహిళలకు రూ. 2.24 కోట్ల ఆర్థిక సహాయం, విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కింద 13 మందికి రూ. 7.80 లక్షలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా ముగ్గురికి రూ. 3.15 లక్షల సాయం అందినట్లు తెలిపారు.
మహిళా శక్తి పథకం ద్వారా 186 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పొందుతున్నారని, దీపం--2 కింద 156 కుటుంబాలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల లబ్ధి చేకూరిందని చెప్పారు. గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ. 92 లక్షలతో నిర్మించిన 900 మీటర్ల సీసీ, బీటీ రహదారి పనులు పూర్తయ్యాయని, వాటిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా రెండు చేతిపంపుల ఏర్పాటుకు రూ. 60 వేల వ్యయం చేసినట్లు వివరించారు. గ్రామంలో 2.94 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 0.742 కిలోమీటర్ల డ్రైనేజీ, 97 వీధి దీపాలు, ఒక ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్, రెండు ఎంపీపీఎస్ పాఠశాలలు, ఒక అంగన్‌వాడీ కేంద్రం, బస్ షెల్టర్ వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో బూతుమల్లి గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.
రాష్ట్రంలో స్వర్ణాంధ్ర--విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నక్కా ఆనందబాబు తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పోలవరం, అమరావతి అభివృద్ధి, రహదారుల నిర్మాణం, అన్ని నియోజకవర్గాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సీయూబీ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467